నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శనివారం 30 డిసెంబర్ 2023 : పేజీలు 12

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**-జగనన్న విద్యాదీవెన కింద తల్లుల ఖాతాల్లో రు. 20.62 కోట్లు జమ**

**-జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్**



అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొ న్నారు. శుక్రవారం జగనన్న విద్యా దీవెన ద్వారా రాష్ట్రం లోని 8.09 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.584

మిగతా 2లో

# కొత్త భూ హక్కుల చట్టం రద్దు చేయాలి

**-పేదల భూములకు భద్రత లేని ఈ చట్టం ఎందుకు?**

**-భూ కబ్జాదారులకు వరంగా మారనున్న భూహక్కుల చట్టం27/2023**

**-ప్రభుత్వం వెంటనే రద్దు చేసే వరకు ఐక్య పోరాటం చేయాలి**



భూ హక్కు చట్టం 27/2023 ను తీసుకురావడం రాజ్యాంగ హక్కులను కాలరాయడమే అవుతుందని, ఈ చట్టం ద్వారా కబ్జాలకు పాల్పడే వ్యక్తులకు, కార్పొరేట్లకు, భూములు ధారాదత్తం చేసేవిధంగా ఉందని, పేదల భూములకు భద్రతలేని ఈచట్టం అమలులోనికి వస్తే మొట్టమొదట నష్టపోయేది ప్రజలని విద్యావంతులైన మేధావులు అనుకుంటు న్నారు. పేదల భూములను అక్రమ రికార్డులతో ఆక్రమించేవారు, భూ కబ్జాదారులు ఈ చట్టం వలన ప్రజలకు మంచి జరుగుతుందని మాయ మాటలు చెప్పడమే కాక ఈ సమస్య న్యాయవాదులకు సంబంధించినదని, ప్రజలకు ఎలాంటి సంబంధంలేదని, ఒక దుష్ప్రచారాన్ని చేస్తున్నారని, ఈ ప్రచారాన్ని నమ్మవద్దని భారత న్యాయవాదుల సంఘం కరపత్రాల ద్వారా ప్రజలందరికీ విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. ప్రజలందరూ బాగా ఆలోచించి, ఏకతాటిపై నిలబడి భూ హక్కు చట్టం 27/2023ను ప్రభుత్వం వెంటనే రద్దు చేసే వరకు ఐక్య పోరాటం చేయాలని అందరికీ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రిటైర్డ్ జిల్లా జడ్జి ఎస్.యం.డి. ఇస్మాల్, కడప,

మిగతా 2లో

# విద్యతోనే సమాజాభివృద్ధి

**- కలెక్టర్ వి.విజయ్ రామరాజు**



కడప బ్యూరో మేజర్ న్యూస్:2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 4వ విడత "జగనన్న విద్యా దీవెన" లబ్ది మొత్తాన్ని విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసిన ముఖ్యమంత్రి, జిల్లా వ్యాప్తంగా అర్హులయిన 38,531 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.29.33 కోట్లు జమ.లి విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని.. గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పిల్లల చదువులు తల్లిదండ్రులకు ఏ మాత్రం ఆర్థిక భారం కాకూడదని "జగనన్న విద్యా దీవెన" పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గ కేంద్రం బహిరంగ సభ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా.. 2022- 23 విద్యా సంవత్సరానికి సంబంధించి.. 4వ విడత "జగనన్న విద్యా దీవెన" లబ్ది మొత్తాన్ని ల్యాప్ టాప్ బటన్ నొక్కి.. అర్హులయిన విద్యార్థుల తల్లుల ఖాతాలో జమచేయడం జరిగింది. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించేందుకు కడప కలెక్టరేట్ విసి హాలు నుండి.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు ఎపి హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారు పి.శివ ప్రసాద్ రెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ యానాదయ్య, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బి. విజయలక్ష్మి, కేంద్ర మిషన్ శక్తి కమిషన్ సభ్యురాలు మూలే సరస్వతిలు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని 38,531 మంది విద్యార్థులకు మంజూరయిన "జగనన్న విద్యా దీవెన" లబ్ది మొత్తం రూ. 29,33,98,016ల మెగా చెక్కును.. విద్యార్థులు, వారి తల్లులకు జిల్లా కలెక్టర్ గౌరవ అతిథులతో కలిసి అందజేశారు. అనంతరం.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి స్థాయి ఫీజు రీయింబర్సుమెంటు పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేయడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. నిరుపేద విద్యార్థులకు సైతం.. ఉన్నత స్థాయి చదువులను చదివే అవకాశం ప్రభుత్వం కల్పించినందుకు లబ్ది పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. "జగనన్న విద్యాదీవెన" అనే పథకం రాష్ట్రంలో ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, ఆపై స్థాయి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి ముఖ్యమంత్రి అందిస్తున్న సువర్ణావకాశం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య దీవెన సాయం అందుకుని చదువుపై ఏకాగ్రతతో భవిష్యత్ లక్ష్యంపైపు అడుగులేయాని వారు ఆకాంక్షించారు. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి 4వ విడత "జగనన్న విద్యా దీవెన" పథకం ద్వారా.. జిల్లాకు మంజూరైన లబ్ది మొత్తం వివరాలు జిల్లాలో మొత్తం 38,531 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 29,33,98,016 లు మంజూరైంది. అందులో ఎస్సి సంక్షేమం కింద 9,071మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.6.67 కోట్లు విడుదలైందన్నారు. ఎస్టి సంక్షేమం కింద 646 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.44.81 లక్షలు విడుదలైందన్నారు. బిసి సంక్షేమం కింద 13,279 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.9.50 కోట్లు విడుదలైందన్నారు. ఈబిసి కింద 6,562 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.6.33 కోట్లు విడుదలైందన్నారు. కాపు సంక్షేమం కింద 4,656 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.3.62 కోట్లు విడుదలైందన్నారు. ముస్లిం మైనారిటీ కింద 4,212 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.2.66 కోట్లు విడుదలైందన్నారు. క్రిస్టియన్ మైనారిటీ

మిగతా 2లో

## 1 నుంచి 3000 పెన్షన్ పంపిణీ : ఎమ్మెల్యే చింతల

వివరాలు 2లో





వివరాలు 3లో

## బలిజలకు వైసీపీ ఏం చేసిందో టిడిపి ఏం చేసిందో చర్చకు సిద్ధమా

## జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను తిప్పికొడుదాం

వివరాలు 4లో



## డిప్లొమా జర్నలిజం లో డిస్టంక్షన్ సాధించిన ఐజాక్



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**.ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ మరియు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహించిన డిప్లొమా ఇన్ జర్నలిజం కోర్స్ లో మైలవరం మండలం వద్దిరాలకు చెందిన దేవరింటి ఐజాక్ డిస్టింక్షన్ సాధించాడు. శుక్రవారం ఉదయం గుంటూరు లోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రావు మరియు రాష్ట్ర అధికార భాష సంఘము చైర్మన్ విజయ్ బాబు చేతుల మీదుగా సర్టిఫికెట్ పొందారు. ఈ సందర్భంగా ఐజాక్ మాట్లాడుతూ జర్నలిజం కోర్స్ లో డిస్టంక్షన్ లో ఉత్తీర్ణత సాధించడం సంతోషం అయితే ఇరువురు చైర్మన్ చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకోవడం గర్వాంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ రాజశేఖర్, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరావు, అధికార భాష సంఘం చైర్మన్ విజయ్ బాబు, ప్రెస్ అకాడమీ సెక్రటరీ బాల గంగాధర్ తిలక్, ది హిందూ దినపత్రిక ఎడిటర్ అప్పాజీ, కోర్స్ డైరెక్టర్ కృష్ణ రెడ్డి మరియు రాష్ట్రములోని జర్నలిస్టు పాల్గొన్నారు.

## ఇద్దరు వ్యక్తుల నుంచి రూ 49 లక్షలు స్వాధీనం..!

### - వాహనా తనిఖీల్లో ప్రైవేట్ బస్సులో రెండు బ్యాగులు



**దువ్వూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు నుంచి హైదరాబాద్ వెళుతున్న ఓ ప్రయివేట్ బస్సులో ఇద్దరు వ్యక్తుల నుంచి 49 లక్షల రూపాయలు శు క్రవారం స్వాధీనం చేసుకున్నట్లు, మైదుకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనాథరెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. అక్రమంగా డబ్బులు తరలిస్తున్నారనే సమాచారం మేరకు పంచాయతి దారుల సమక్ష్యంలో దువ్వూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనాలను తనిఖీ చేస్తూ ఉండగా ప్రొద్దటూరు వైపు నుండి హైదరాబాద్ వైపుకు వెళుతున్న ఏపీ 04 యు బి 0772 నెంబర్ గల కె ఎమ్ ఆర్ ట్రావెల్ వాహనం రాగా తన సిబ్బందితో పంచాయతి దారుల సమక్ష్యంలో పై తెలిపిన ట్రావెల్ వాహనం ను ఆపి అందులో ఉన్న ప్యాసెంజర్ ల యొక్క లగేజి బ్యాగ్ లను తనిఖీ చేస్తూ ఉండగా అనుమానంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి దగ్గర ఉన్న బ్యాగులను పరిశీలించగా అందులో 49,00,000/- (నలభై తొమ్మిది లక్షల ) ఉండినవి, వాటికి సంబందించిన సరైన ఆధారాలు చూపించమని అడుగగా అందుకు వారు సరైన సమాచారం, పత్రాలు చూపించలేదని ఆయన వివరించారు.కావున ఈ విదంగా సరైన పత్రాలు, రుజువులు లేకుండా ఇంత మొత్తంలో డబ్బులు తీసుకొని వెళ్ళకూడదు అని తెలిపి తదుపరి చర్య నిమిత్తం వారి దగ్గర రెండు బ్యాగులలో ఉన్న మొత్తం 49,00,000/- (సలభై తొమ్మిది లక్షల) రూపాయలను, పంచనామా ద్వారా స్వాదీనం చేసుకోవడం జరిగింది.పై తెలుపబడిన డబ్బులకు సంబందించిన వ్యక్తులు గంగిరెడ్డి సుబ్బారెడ్డి,పంగా జయరామి రెడ్డి,జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ అక్రమంగా తరలిస్తున్న డబ్బులు పట్టుకొనుటకు కృషిచేసిన మైదుకూరు రూరల్ ఇన్స్పెక్టర్ ని, దువ్వూరు సబ్-ఇన్స్పెక్టర్ ని దువ్వూరు సిబ్బందిని ప్రశంసించినారు.

## 1 నుంచి 3000 పెన్షన్ పంపిణీ : ఎమ్మెల్యే చింతల

**పీలేరు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా జనవరి 1 నుండి ప్రతినెల రాష్ట్రవ్యాప్తంగా ఉదయం తెల్లవారి ఆరు గంటలకి మూడు వేల రూపాయలు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం గడపగడపకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా పీలేరులోని కోటపల్లి ప్రాంతంలో ఆయన తిరిగారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సాధికారత జగనన్నకే సాధ్యమని ఎవరు ఊహించని విధంగా ఆడుకుందాం ఆంధ్ర అనే పథకాన్ని ఐదు రోజులకు మునుపు ప్రవేశపెట్టి ఆట పోటీలతో యువకుల దేహదారుధ్యాన్ని మేధా సంపత్తిని ఇనుపుడింప చేశారని ఆయన తెలిపారు ఆయన ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలతో దేశంలోని వివిధ నాయకులతోపాటు శాస్త్రవేత్తలు ఆర్థిక శాస్త్రవేత్తలు ప్రశంసిస్తున్నారని రాష్ట్ర స్థాయిలో వైసిపి అనుకూల పవనాలు ఉన్నాయని చాప కింద నీరుల ఎన్నికల సమయంలో ఓట్లు వేయడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అవుతారని చింతల రామచంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు జీవి శ్రీనాథ్ రెడ్డి, యువ నాయకులుజీవి రాకేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎస్ ఎల్ వి సంజీవి, సర్పంచ్ షేక్ జీనత్ షఫీ, నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ హుమయున్, ఎంపీపీ సతీష్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఎన్ వి చలపతి, వైయస్సార్ పార్టీ యువ నాయకులు జావిద్, వార్డ్ మెంబర్ హబీబ్, కోటపల్లి కృష్ణారెడ్డి, విజయ శేఖర్ రెడ్డి,అధికారులు ఎంపీడీవో డాక్టర్ మురళీమోహన్ రెడ్డి, ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారి యతి రాజులు, ఏపీయం లక్ష్మణ్ రెడ్డి, ఏపీవో, వీఆర్వో ఎర్రయ్య వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**(మొదటి పేజీ తరువాయి)** కోట్ల రూపాయలను నేరుగా తల్లుల ఖాతాల్లో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జూలై 2023 నుండి సెప్టెంబరు 2023 త్రైమాసాల 4వ విడత ఫీజ్ రీయింబర్స్మెంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన బహిరంగ సభ నుండి బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమచేసారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, సోషల్ వెల్ఫేర్ డిడి. జాకీర్ హుస్సేన్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సండప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జూలై 2023 నుండి సెప్టెంబరు 2023 త్రైమాసాల 4వ విడత జగనన్న విద్యా దీవెన కింద 29.384 మంది విద్యార్థులకు సంబంధించి 27.264 మంది తల్లుల ఖాతాల్లో రు. 20.62 కోట్లు నేరుగా జమచేశామన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని పేద విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకొని చదువులో రాణించలన్నారు. పేదరికం కారణంగా ఏ విద్యార్థి ఉన్నత చదువులకు దూరం కాకూడదని చదువుల ఖర్చుతో తల్లిదండ్రులు అప్పులపాలు కాకూడదన్న లక్ష్యంతో జగనన్న విద్యాదీవెన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. అర్హులైన విద్యార్థులందరూ జగనన్న విద్యాదీ వెన పదకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, చేతుల మీదుగా విద్యార్థుల తల్లులకు మెగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజాభివృద్ధి

**(మొదటి పేజీ తరువాయి)**కింద 105 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 8.46 లక్షలు విడుదలైందన్నారు.అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి విద్యా సంబందిత సంక్షేమ పథకాల ఫలాలు అందలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యం అని.. "జగనన్న విద్యా దీవెన" లబ్ధి పొందడంలో ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు ఎదురయితే... సంబందిత సంక్షేమ శాఖల జిల్లా అధికారికి తెలియజేయవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతీ, ఎస్సి, మైరారిటీ కార్పొరేషన్ల ఈడీలు డా. వెంకట సుబ్బయ్య, డా.వి. బ్రహ్మయ్యలు, మనోజ్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ, మైనారిటీస్, బీసీ, ఎస్సి, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని పలు డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్, నర్సింగ్ ఇతర ప్రొఫైషనల్ కోర్సుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

## కొత్త భూ హక్కుల చట్టం రద్దు చేయాలి



**(మొదటి పేజీ తరువాయి)** అన్నమయ్య ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు సి.సుబ్రహ్మణ్యంలు విజ్ఞప్తిచేసిన విషయంకూడా తెలిసిందే. ఎవరికైనా అన్యాయం జరిగినప్పుడు ఈ కొత్త చట్టం ప్రకారం అందరికీ అందుబాటులో ఉన్న కోర్టులో కేసు వేయడానికి వీలులేదని, ఈ చట్టంలో నిబంధన ఉండటం ప్రజా వ్యతిరేకమనిఈ నిబంధన వల్ల చిన్న, సన్నకారు రైతులు తమకు ఉండే కొద్దిపాటి భూముల విషయంలో వారి హక్కును నిర్దారించుకోవడానికి అవకాశంలేక శాశ్వతంగా భూమిని కోల్పోవలసి ఉంటుందని, ఇరుపక్షాల న్యాయవాదుల సమక్షంలో విచారణ చేపట్టిన తరువాత తీర్పులిస్తున్న కోర్టులనుకాదని అధికార పార్టీకి చెందిన రాజకీయ నాయకులు చెప్పే మాటలు విని తీర్పులు చెప్పడానికి అవకాశం ఉన్న ట్రిబ్యూనల్స్ నమ్ముకోమని, రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఈ కొత్త చట్టం చెబుతోందని పలువురు న్యాయవాదులు, రచయితలు, అభిప్రాయం.ఈ చట్టం వలన చిన్న, సన్నకారు రైతుల భూములు, భూస్వాముల చేతుల్లోకి వెళ్ళిపోయి రాచరిక పాలనకు దారి తీస్తుందనే విషయం గుర్తుంచుకోవలసి ఉంది. కనుక ఈ చట్టం ప్రమాదం న్యాయవాదులకు కాదు, సన్న, చిన్న కారు, దళిత, గిరిజన, పేద వర్గాలకు చెందిన వారు ఈ విషయాన్ని గుర్తించాలి.ఈ చట్టం అమల్లోకి వస్తే ఇప్పటివరకు రెవిన్యూ అధికారులు చేసిన, చేస్తున్న తప్పుడు రికార్డులతో చిన్న, సన్నకారు రైతులు వారి భూ హక్కులను కోల్పోతూ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని, మళ్లీ ఆ అధికారులే ప్రజల భూములకు శాశ్వత హక్కులను కల్పించడానికి ఈ చట్టం ద్వారా ప్రభుత్వ అధికారాలను కల్పించడం దేనికి చిహ్నాం అంటూ చిన్న, సన్న కారు రైతుల, దళితుల భూములను కబ్జా చేయడానికి ఈ భూహక్కుల చట్టం పనికొస్తుంది తప్ప వారికి మేలు చేసే విధంగా ఉండదని అనేక గ్రామ, పట్టణ, మండల, నగర ప్రాంతాల్లో ప్రజలు అనుకుంటున్నారు.ఈ చట్టంలో ఉన్న విషయాలను సమగ్రంగా ఆలోచిస్తే ఈ వాస్తవాలను ప్రతి ఒక్కరు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ నల్ల భూ హక్కు చట్టం నీతి అయోగ్ సిఫార్సు చేయగా, కేంద్ర ప్రభుత్వం చట్టం నమూనా మరియు దాని నియమాలు, నమూనా ఫారమ్స్ అన్నీ తయారు చేయించి రాష్ట్రాలకు పంపింది. దానిలో రాష్ట్రం పేరు మాత్రమే పెట్టి రాష్ట్రాలు చట్టం ఆమోదించుకోవచ్చు.అంటే రాష్ట్రాల పాత్ర తపాలా పంపిణీ వారి పాత్ర మాత్రమే. మహారాష్ట్ర యొక్క ముసాయిదా భూమి హక్కు చట్టం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఇలాంటి నిబంధనలను సిఫారసు చేయడానికి కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్‌ను ప్రేరేపించింది. ఆ తరువాత కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో ఉంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనిని వెంటనే అమలులోకి తెచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఈ నల్లచట్టాన్ని చిన్న, సన్నకారు, దళిత, బలహీన, వర్గాలు, ఇతర భూయజమానులందరూ వ్యతిరేకించి ఈ చట్టం రద్దు చేసేవరకూ పోరాటం చేయాల్సి ఉందని భారత న్యాయవాదుల సంఘంతనగళాన్నివినిపించింది.ఈ చట్టాన్ని ఉపసంహరించుకునేలా ప్రభుత్వంపై వత్తిడి తేవాల్సిన భాధ్యత న్యాయవాదులతోపాటు వివిధ వర్గాల ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రవేట్ సంస్థ లు, ప్రాంతీయ, జాతీయ రాజకీయ పార్టీలపై ఉంది. గత కొన్ని రోజులుగా భూములకు భద్రత లేని ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు,ప్రజా సంఘాలు, ధర్నాలు,, ర్యాలీలు, దీక్షలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం బాధాకరం.

**-ఎస్.జైనుల్లా ఆబెద్దీన్ భాష,**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**

## నువ్వు కమ్మ నాయడా ..అయితే పట్టా ఎలా ఇస్తారు,!

### -కలెక్టరేట్ డిఅర్ఓ సత్య నారాయణ

### -కలెక్టర్ సారూ డిఅర్ఓపై చర్యలు తీసుకోవాలి

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** తమకు భూ పట్టా ఇవ్వాలని పలు సార్లు స్పందనలో అర్జీకూడా పెట్టుకొన్నమని తాము సాగు చేసుకొంటూ తమ అనుభవంలో ఉన్న భూమికి పట్టా ఇప్పించి న్యాయం చేయాలని కలక్టరేట్‌లో డిఅర్ఓ సత్యనారాయణ వద్దకు వెళ్తే మీరు కమ్మ నాయుడులకు ఎలా ఇస్తారు అసలు మీరు ఎందుకు వచ్చారు అంటూ ఆగ్రహించారని రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం బావి కాడ పల్లి కు చెందిన ఓలేటి లక్ష్మమ్మ కుమారుడు వెంకటేశులు వాపోయారు. బావికాడ పల్లి లో నివాసం ఉంటామని మునగ ప్రాంతం కింద తమకు భూమి ఇవ్వాల్సి ఉండగా చాలా రోజుల నుంచి తాసిల్దార్ కార్యాలయం లో అర్జీ కూడా ఇవ్వడం జరిగందని అన్నారు.అదే గ్రామంలో మునగ కింద పుల్లంపేట తహశీల్దార్ కొందరికి భూ పట్టాలు ఇచ్చారని తాము అడిగితే రాజకీయ నాయకుల వద్దకు వెలమంటున్నరని అందుకే జిల్లా అధికారికి తెలిపేందుకు వెళ్లిన తమకు అర్జీతీసుకొని ఇలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఎవరైతే భూమి సాగుచేస్తు వారి అనుభవంలో ఉందో వారి పేరిట భూ పట్టా ఇవ్వాలని చెప్పినప్పటికి కొందరు అధికారులు అలా కుదరదు అంటూ చెప్పడం విశేషం. తమకు న్యాయం చేయమని అడిగితే ఓ జిల్లా అధికారి అలా మాట్లాడి నందుకు కలెక్టర్ డిఅర్ఓ పై చర్యలు తీసుకోవాలంటూ బాధితులు కోరుతున్నారు.

**వివరణ:** బాధితులకు భూ పట్టా ఏమైనా ఇస్తారా అని డిఅర్ఓను అన్నమయ్య బ్యూరో మేజర్ న్యూస్ ప్రశ్నించగా అలా ఎలా కుదురు తుంది వాళ్ళు కమ్మ నాయుడులు ఎలా ఇస్తారు.ఇది ఎస్సీ,ఎస్టీ ,బీసీ లకే అన్నారు. మునగ వారికి ముందే ప్రభుత్వం డబ్బులు కట్టించింది కదా అని సమాధానం ఇచ్చారు.



బాధితులు ఓలేటి లక్ష్మమ్మ,కుమారుడు వెంకటేష్‌లు

## నాటి వృక్షాలు నేడు భూస్థాపితాలు




**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఉపాధి హామీ కార్యాలయము అధికారుల పరిస్థితి పలు విమర్శలకు భావిస్తుంది ఎందరో పేదవారికి అక్షయపాత్రల ఉపాధి హామీ పథకం ఉపయోగపడుతున్నా వి అని చెప్పడానికి సందేహమే లేదు చిట్వేలి మండల అధికారుల పనితీరు లో నిలువెత్తు నిర్లక్ష్యం కనబడుతున్నది ఉపాధి హామీ పని జరిగే ప్రాంతానికి ఫస్ట్ ఎయిడ్ కిట్టు తో పాటు వారికి నీటి సదుపాయం ఎండ ఎక్కువ తగలకుండా కొన్ని పరికరాలు ఇచ్చినప్పటికీ అవి ఉపయోగము లోకి రాలేదని మండల ఉపాధి హామీ కూలీలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం అవెన్యూ ప్లాంటేషన్ ప్రవేశపెట్టి రోడ్ల కి ఇరువైపులా చెట్లు నాటించి అలానాటి అశోకుడు ఆశయ సిద్ధాంతాలను ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పిస్తుంటే చిట్వేల్ అధికారులు మాత్రం మేము చెట్లు నాటుతాం వాటిని సంరక్షించే బాధ్యత మాది కాదు అని రీతిగా వ్యవహరిస్తున్నారు పోలోపల్లి పంచాయతీలో ఆర్ అండ్ బి రోడ్ ప్రక్కన అవెన్యూ ప్లాంటేషన్ జరిగిన మాట వాస్తవము అక్కడ చెట్లను తొలగిస్తూ ఉంటే ఉపాధి హామీ అధికారులు కన్నెత్తి కూడా చూడలేదు అలాగే చెర్లోపల్లి పంచాయతీ తిమ్మాయపాలెం క్రాస్ రోడ్డు నుండి ఆంజనేయ స్వామి గుడి వరకు జరిగిన అవెన్యూ ప్లాంటేషన్ పరిస్థితి నేడు రోడ్ల భవనాల శాఖ అధికారులు పూర్తిగా తొలగించారు సామాజిక తనిఖీ బృందం వారు ఇలా పూర్తిగా చెట్లను తొలగిస్తూ ఉంటే వారు ప్రభుత్వానికి సరైన నివేదిక సమర్పించడం లేదని విమర్శలు వస్తున్నాయి లక్షల్లో ప్రభుత్వానికి నష్టం జరుగుతున్న చెట్లను పూర్తిగా తొలగిస్తున్న చిట్వేలి ఉపాధి హామీ అధికారులు ఎలాంటి చర్యలకు సిఫార్సు చేస్తారు వేచి చూడాలి సంబంధిత అధికారిని వివరణ అడగగా క్రింది స్థాయి సిబ్బంది వెంటనే విచారించి తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు

## బలిజలకు వైసీపీ ఏం చేసిందో టిడిపి ఏం చేసిందో చర్చకు సిద్ధమా.

**-బహిరంగ చర్చకు కాకపోయినా ఓ ఫంక్షన్ హాల్లో చర్చకు కూర్చుందాం..**

**-కడపలో ఏ ఒక్కరికైనా పదవి ఇచ్చారా**

**-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలిజ సంఘ నాయకుల మీడియా సమావేశం..**



**కడప బ్యూరో మేజర్ న్యూస్:** కడప నగరంలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో బలిజ కులాల చెందినటువంటి పలువురు వైసిపి నాయకులు, కార్పొరేటర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకకులానికి ఒకపార్టీకి అంటగట్టడం ఎంతవరకు సమం జసమన్నారు. టిడిపిలో ఎంతోమంది బలిజలను తొక్కేసిన చరిత్ర ఉందని, మాజీ మంత్రి బ్రహ్మయ్య దగ్గర నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన దుర్గాప్రసాద్ వరకు ప్రతి ఒక్కరు అనచివేతకు గురయ్యారని గుర్తు చేశారు. చివరికి హరిప్రసాద్ సైతం టిడిపి చేస్తున్న కుటిల రాజకీయాల్లో బలయ్యారు అనేది నిజమా కాదా స్పష్టం చేయాలన్నారు. బలిజలకు సీటు తెచ్చుకోలేని టిడిపి నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారంటూ పండిపడ్డారు. 2014లో టిడిపి తరపున బలిజ నాయకుడు దుర్గాప్రసాద్ పోటీ చేస్తే హీనంగా ఓటమి పాలు చేశార న్నారు. ఇందులో హరిప్రసాద్ పాత్ర ఉందా లేదా అంటూ ప్రశ్నించా రు. ఒక బలిజ కులస్తుడు పోటీ చేస్తే ఘోరంగా ఓడించారని అది గుర్తుపెట్టుకోవాలని టిడిపి నేతలకు హితవు పలికారు. రానున్న ఎన్నిక ల్లో వైసీపీ తరపున నిలబడే ఏ అభ్యర్థికైనా బలిజ కులస్తులు మద్దతుగా ఉండి గెలిపిస్తారని స్పష్టం చేశారు. బలిజలకు వైసీపీ ఏం చేసిందో టిడిపి ఏం చేసిందో చర్చించేందుకు చర్చకు సిద్ధమా అంటూ స్పష్టం చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బహిరంగ ప్రదేశా ల్లో కాకుండా ఓ ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేసుకుం దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోట కృష్ణ, రాము, శివ కేశవ,సుబ్బయ్య, వెంకటేష్,బండి బాబు, పత్తి రాజేశ్వరి, మల్లేశ్వరి, ఉమామహేశ్వరి, శంకరాపురం సింధు, రామకృష్ణ, కార్పొరేటర్లు రెడ్డి ప్రసాద్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలతో పదవిలోకి వచ్చిన సీఎం జగన్ : భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ఉన్నారని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు శుక్రవారం జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి మొదట కన్నెల్లూరు మోటు లో పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నాయకులు కార్యకర్తలతో ఇంటింటికి తిరుగుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు, ఇంటి పన్ను, పెంచి పేద మధ్యతరగతి వారికి ఇబ్బందులు గురిచేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. ఇచ్చిన హామీలలో ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా అబద్ధపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జింకల భాష, ప్రతాప్ రెడ్డి, చెన్నయ్య, నాగార్జున, పవన్ కుమార్, అబ్దుల్ కరీం, శ్రీనివాసులు, వినయ్, సన్నీ, కొండయ్య యాదవ్, శేఖర్, వీర జగన్, జాషువ,శ్రీను, రాజు,మోహన్ రెడ్డి, చెన్నయ్య, చెన్నప్ప, బాగ్యమ్మ, తెలుగుదేశం జనసేన పార్టీ, నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు యువతకు ప్రాధాన్యం కల్పించాలి

**అవకాశం కల్పిస్తే విజయంసాధిస్తా : నేతికొప్పుల శ్రీలత**



**కలసపాడు మేజర్ న్యూస్:** ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు యువతకు ప్రాధాన్యత కల్పించి రాజకీయ రంగంలో నేటి యువత సమాజానికి సేవ చేసేందుకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వైఎస్ఆర్ కడప జిల్లాలోని బద్వేల్ అసెంబ్లీ పరిధిలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో పోటీ చేసేందుకు పలువురు యువత ముందుకు వస్తున్న విషయం అందరికీ తెలిసిందే. కాశి నాయన మండలంలోని పిట్టిగుంట గ్రామానికి చెందిన నేతి కొప్పుల శ్రీలత ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసేందుకు నేనున్నానంటూ పత్రికలలో వచ్చిన విషయం తెలిసిందే. ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగరీత్యా తిరుపతిలో ఉంటున్న శ్రీ లత కుటుంబం ఇటీవల రాజకీయ పార్టీలలో యువతకు ప్రాధాన్యత ఇస్తామంటూ ఇటు వైసిపి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి యువతకు పెద్దపీట వేస్తామంటూ పిలుపునిచ్చిన విషయం తెలుసుకున్న ఆశావహులు అధికార పార్టీ లేదా ప్రతిపక్ష పార్టీలలో పోటీ చేసేందుకు ముందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేము బద్వేలు నియోజకవర్గంలో మాకు ఓసి ,యస్ సీ కులాలలో బంధుఘనం అధికంగా ఉన్న దని మా భర్త రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారైనందున అధికార, ప్రతిపక్ష పార్టీలు తమకు అవకాశం ఇస్తే పోటీ చేసేందుకు ముందుకు వస్తున్నామని తెలిపారు బద్వేలు.నియోజకవర్గంలో మాకు 90 వేల వరకు ఓటు బ్యాంక్ ఉన్నదనే విషయం అందరికీ తెలిసిందే. మా భర్త శివారెడ్డికి అన్ని మండలాల్లో బంధువులు స్నేహితులు ఉండడంతో పోటీలో నిలవాలని ముందుకు వచ్చామని అధికార పార్టీలో కానీ అవకాశం కలిపిస్తే, నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తానని తమకు ఓటు వేసి ఆదరించాలని నియోజకవర్గ ప్రజలను కోరుతున్నానని ఆమె వివరించారు.

## రబీలో సాగు చేసిన పంటలకు పంట నమోదు చేసుకోవాలి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండలంలోని అన్ని గ్రామాల రైతులకు తెలియజేయడమేమనగా రబి కాలానికి అనగా ఎండా కారు అక్టోబర్ ఒకటో తారీకు నుంచి సాగు చేసిన మినుము జొన్న మొక్కజొన్న నువ్వులు మరియు ఇతర పంటలు తప్పకుండా మీ గ్రామంలోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి పంట నమోదు, అనగా ఈ క్రాప్ చేయించుకోవలెను అని మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి తెలిపారు . శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు పంట నమోదు చేసుకొనుటకుగాను ఆధార్ కార్డు, 1బి మరియు ఫోన్ నెంబర్ తీసుకెళ్లి,మీ సచివాలయంలో వ్యవసాయ సహాయకులు దగ్గర నమోదు చేయించుకోవాలని తెలిపారు. ప్రస్తుతము సీజన్లో వర్షాభావం తక్కువ ఉండడం వల్ల, మరియు ఆశించిన దిగుబడులు రాని వలన, ప్రభుత్వం నుంచి ఏదైనా అనగా పంటల బీమా గాని, పంట నష్టం గాని, మరియు పంటల మద్దతు ధర కానీ, మరియు ఏ ఇతర పరిహారాలు గాని రైతుకు అందాలంటే తప్పకుండా పంట నమోదు, అనగా ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని తెలిపారు. కావున రైతులందరూ రవి సీజన్లో వేసిన పంటలకు కచ్చితంగా ఈ క్రాప్ చేసుకోవాలని అమర్నాథరెడ్డి సూచించారు.




## పి.డి.ఎస్.యు,పీ.వై.ఎల్ మాసపత్రికలను విడుదల

**కడప బ్యూరో మేజర్ న్యూస్:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు), ప్రగతిశీల యువజన సంఘం(పి.వై.ఎల్) సంఘాల సంయుక్తంగా తిరుగుబాటు మాసపత్రికలను కడప నగరంలో సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కు వచ్చేసిన రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఎస్సీఈఆర్ టి డైరెక్టర్ బండపల్లి ప్రతాప్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ రాఘవరెడ్డి,ప్రొద్దుటూరు ఉపవిద్యాశాఖ అధికారి డిప్యూటీ డిఈఓ కృష్ణప్ప, కడప మండలం విద్యాశాఖ అధికారి ఎంఈఓ నారాయణలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సీఈఆర్ టి డైరెక్టర్ బండపల్లి ప్రతాప్ రెడ్డి,డిఈఓ రాఘవరెడ్డి,కడప మండలం ఎంఈఓ నారాయణలు మాట్లాడుతూ పిడిఎస్ యు,పివైఎల్ సంయుక్తంగా 1984 నుండి ఈ పత్రిక అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఖాళీ సమయాల్లో ఈ పత్రిక చదువుతూ ఉంటామని, తిరుగుబాటు పత్రికలో ప్రధానంగా వివిధ విశ్వవిద్యాలయాల చెందిన ప్రొఫెసర్ లు,సామాజిక వేత్తలు, లౌకిక ప్రజాస్వామ్యవాదులు వారి ఆలోచనతో వ్యాసాలు రాయడం జరిగిందని విద్యార్థులకు యువతకు తిరుగుబాటు పత్రిక ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తిరుగుబాటు మాసపత్రికలో విద్యార్థులకు,యువతకు సంబంధించిన రాజకీయ, సామాజిక అంశాలు భారతదేశం భౌగోళిక పరిస్థితులు ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు కులం,మతం పట్ల ఒక శాస్త్రీయ దృక్పథాన్ని తిరుగుబాటు మాసపత్రికలో వ్యాసాల రూపంలో పరిచారని కావున పి.డి.ఎస్.యు,పి.వై.ఎల్ తిరుగుబాటు మాసపత్రికను అందరూ ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, పిడియస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్,పిడియస్ యు నగర కార్యదర్శి గణేష్, వైయస్సార్ టిఎఫ్ రాష్ట్ర నాయకులు శంకర్ రెడ్డి,రమణ రెడ్డి, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల అసోసియేషన్ నాయకులకు శ్రీనివాసులు రెడ్డి,రమేష్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.





## ధనుష్ డ్రిప్పు ఇరిగేషన్ ఎంటర్ప్రైజెస్ ప్రారంభించిన వైయస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్:** ధనుష్ డ్రిప్పు ఇరిగేషన్ ఎంటర్ప్రైజెస్ పులివెందుల మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ స్టేట్ సిల సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి లు నూతన డ్రిప్పు ఇరిగేషన్ ఎంటర్ప్రైజెస్ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతరం డ్రిప్ ఇరిగేషన్ యజమానులతో ముఖాముఖిగా శు భాకాంక్షలు తెలుపుతూ, ప్రజల మన్ననలు పొంది వ్యాపార సముదాయాలను అభివృద్ధి చేసుకోవాలని సూచనలు సలహాలు అందిం చారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
30 డిసెంబర్ 2023

# సీఎం జగన్ కాన్వాయ్‌పై రాయివిసిరిన వ్యక్తి దివ్యాంగుడు కాదు

## -వికలాంగుల నెట్ వర్క్ నాయకులు

**పులివెందుల మేజర్ న్యూస్:** ఇటీవల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సింహాద్రిపురం మండల పర్యటనలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవానికి హాజరైన సమయంలో ఆయన కాన్వాయ్‌పై గురజాల గ్రామానికిచెందిన ఒక దివ్యాంగుడు రాయి విసిరాడని కొన్నిపత్రికల్లో కథనాలు రావడం జరిగిందని, ఈఅంశంపై వాస్తవ విషయాలు విచారణ జరపగా, రాయివిసిరాడని చెబుతున్న కొమెర అప్పయ్య అనే వ్యక్తి వికలాంగుడుకాదని తమ విచారణలో తేలిందని వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, సింహాద్రిపురం మండల వికలాంగుల సమాఖ్య అధ్యక్షుడు గోగుల అజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. అప్పయ్య అనే వ్యక్తికి ఎటువంటి వైకల్యంగాని, వికలాంగుల సర్టిఫికెట్‌గానీలేదని, గతంలో కాలువిరిగిందని సదరం సర్టిఫికెట్‌కు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వైకల్యం లేకపోవడంతో డాక్టర్లు సర్టిఫికెట్ తిరస్కరించారని, వైకల్య సర్టిఫికెటే లేనివ్యక్తికి పెన్షన్ ఎలా వస్తుందని, సర్టిఫికెట్ రాకపోవడానికి ముఖ్యమంత్రి జగన్ కు ఎటువంటి సంబంధంలేదని, ఇటువంటి అవాస్తవ విషయాలను ప్రచారం చేసి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావడం మంచి పద్ధతి కాదని ఈ సందర్భంగా వారు హితవు పలికారు. సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతివికలాంగునికి జగనన్న ప్రభుత్వంలో తప్పక పెన్షన్ వస్తుందని , అలాపెన్షన్ రాని పక్షంలో తమ దృష్టికి తీసుకొని వస్తే పెన్షన్ వచ్చేలా సహాయ సహకారాలు అందిస్తామని, తమకు లబ్ది చేకూరలేదని దాడులు , ప్రతి దాడులు చేయడంవల్ల,మన ప్రాంతానికి చెడ్డపేరు రావడంతప్ప, మరొక ప్రయోజనం లేదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో హింసకు తావులేదని, అవయవాలులేని వికలాంగులను కూడా రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం మంచి పద్ధతి కాదని వారు పేర్కొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు సంఘీభావం తెలిపిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** గత నాలుగు రోజులుగా పురపాలక కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులను మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవ,,శ్రీ బత్యాల చంగల్ రాయుడు శుక్రవారం నాడు దీక్షా శిబిరం వద్ద కలిసి వారి సమస్యలు మరియు డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు., అలాగే వారితోపాటు దీక్షలో కూర్చుని నిరసన తెలిపి తమ సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ పట్టణాన్ని సుందరీ కరణ చేసి ప్రజలను ఆరోగ్యంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులదే కీలకపాత్ర అని అన్నారు. అలాంటి కార్మికుల సమస్యలు పట్టని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందువారికి లేనిపోనీ హామీలు గుప్పించి మోసగించారని అన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా వారికి వేతనం అమలు చేయాలని, సుప్రీం కోర్టు ఆదేశాలు అనుసరించి పారిశుధ్య కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గత టిడిపి ప్రభుత్వం లో వారికి రెండు జతలు బట్టలు, చెప్పులు, కొబ్బరినూనె, రేడియం జర్కిన్, సబ్బులు ఇచ్చేవారని ఈ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈరోజుటి వరకు అలాంటివేవీ ఇవ్వకపోగా ఆయన ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని వేతనాన్ని మించి పనిచేయుచుకుంటున్నారని వారి ఆవేదను వ్యక్తం చేశారు.పారిశుద్ధ్య కార్మికులు ఎవరైనా నాకు సహకరిస్తే గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ ప్రకారం శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించి వారి శ్రమకు తగ్గ వేతనం ఇప్పించడానికి నా వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.అలాగే పారిశుద్ధ్య కార్మికులకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీ.హెచ్ ఓబయ్య, లక్ష్మిదేవి, రమణ, ప్రసాద్ ఇంకా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో క్రైమ్ రేట్ చాలా తగ్గింది

## -ఎస్పీ కృష్ణారావు



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా, రాయచోటి లో జిల్లా ఎస్ పి కృష్ణా రావు అన్నారు., జిల్లా లోని క్రైమ్ రేట్ గురించి వివరిస్తూ ఇలా అన్నారు. జిల్లా లో గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరంలో క్రైమ్ రేట్ చాలా తగ్గిందని 2021-22 సంవత్సరంతో పోలిస్తే 2022-23 అనగా ఈ సంవత్సరంలో దొంగతనాలు,మోసాలు, రోడ్డు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ యాక్సిడెంట్లు ఇంకా రెడ్ శాండిల్ ముఖ్యంగా ఉమెన్ హరాస్మెంట్ కేసులు కూడా చాలా తక్కువగా నమోదు ఆ య్యాయని తెలిపారు ఇందుకు ఎంతో కృషిచేసిన తమ డిపార్టుమెంటులోని కొంతమంది అధికారులకు బహుమతులను ఇస్తూ ప్రశంసించారు.నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు అందరికీ జిల్లా ఎస్పి కృష్ణారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను తిప్పికొడుదాం

**- నల్ల చట్టాలపై అవగాహనను గ్రామ స్థాయిలో తీసుకెళదాం**
**- జి. వో. నెంబర్ 27 ను రద్దు అయ్యేంతవరకు మీ వెంట ఉద్యమిస్తాం**
**- న్యాయవాదుల ధర్నాకు సంఘీభావం తెలిపిన టిడిపి నేతలు రామ్ ప్రసాద్ రెడ్డి, సుబ్రమణ్యం**



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజల ఆస్తులకు భద్రతలేని ఏపీ భూహక్కు చట్టం జీవో నెంబర్ 27ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గత నెల రోజులుగా భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరిస్తూ రాయచోటి పట్టణంలోని అంబేద్కర్ చిత్రపటం వద్ద చేపడుతున్న నిరసనకు సంఘీభావంగా రాయచోటి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, బాల సుబ్రమణ్యం తమ మద్ధతును తెలిపారు. అనంతరం ప్రజా సంఘాలు, న్యాయవాదులు, వామ పక్షాలతో కలిసి రాయచోటి పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం నుండి బంగ్లా సర్కిల్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సంధర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజా వ్యతిరేక నల్లచట్టాలను ప్రజా స్వామ్యవాదులందరూ వ్యతిరేకించాలని, గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించే విధంగా చైతన్యం తీసుకురావాలని తెలిపారు. తాజాగా వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 27ను రద్దుపరిచే వరకు మీ ముందు మేము ఉండి పోరాడుతామంటూ భరోసాను కల్పించారు. అలాగే రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల ఆస్తులకు భద్రతలేని జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలన్నీ రద్దు చేయిస్తామని, అగ్రకుల పేదలకు ఎటువంటి అన్యాయం జరిగిన తమకు న్యాయం చేయాలంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించే హక్కును భారత రాజ్యాంగం కల్పిస్తే న్యాయస్థానాల అవసరం లేదంటూ దేశంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో అర్థం లేని జి.ఓ ను తీసుకువచ్చి ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా ప్రస్తుత ప్రభుత్వం చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,500 మంది సిబ్బందితో 553 న్యాయస్థానాలు చెయ్యలేని న్యాయం జిల్లాకు ట్రిబ్యునల్ చొప్పున 26 జిల్లాలకు 26 మందితో న్యాయం జరిపిస్తామని రాష్ట్ర ప్రభుత్వం అనడం హాస్యాస్పదమని నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గత 30 రోజులుగా విధులకు దూరంగా ఉంటూ జీవో నెంబర్ 27 వలన జరిగే నష్టం పై రైతు, పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న న్యాయవాదులు, ప్రజాసంఘాల కృషి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి తెలుగుదేశం నాయకులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, బాల సుబ్రమణ్యంతో పాటు, కాంగ్రెస్ పార్టీ అల్లాబకష్, ఖాదర్ వలి, వామ పక్ష నేతలు, ప్రజా సంఘాల నాయకులు, భారీ స్థాయిలో మండిపల్లి అనుచరులు పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" : బిటెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమం



**తొండూరు మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా పులివెందుల నియోజకవర్గం, తొండూరు మండలంలోని సంతకొవ్వూరు గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో పాల్గొన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జయభరత్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ"భవిష్యత్తు గ్యారెంటీ" మ్యానిఫెస్టోలోని వివరించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, నారా చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రిగా చెయ్యాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రజలను కోరుతూ, రానున్న 5 సంవత్సరాలలో టిడిపి ప్రకటించిన "భవిష్యత్తుకు గ్యారెంటీ" లోని సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి ఎంత ఆదాయం అందబోతుందో ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివమోహన్ రెడ్డి టీడీపీ సీనియర్ నాయకుడు అజ్జగుట్టు రఘునాథరెడ్డి సంతకొవ్వూరు టీడీపీ నాయకులు రామాసురా రెడ్డి,గంగయ్య,కేశవరెడ్డి తొండూరు మండల నాయకులు కంచిరెడ్డి, మల్లెల నాగిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, నరాల రవికుమార్ రెడ్డి, ఎలమకూరు జగన్ ,షఫీ, బీసీ సెల్ ఆదర్శ, గంగణపల్లి రామాంజనేయులు రెడ్డి,, మాజీ సర్పంచ్ చంద్రమౌళీశ్వర రెడ్డి, పులివెందుల పట్టణ టీడీపీ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధానకార్యదర్శి అక్కులు విజయ్ కుమార్ రెడ్డి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన కళాశాలల సమీక్షా సమావేశం




**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందులలో ఇస్తా నందు డిగ్రీ కళాశాలల కమిషనర్ డా.పోలా భాస్కర్ ఆధ్వర్యంలో అకడమిక్ యాక్టివిటీపై డెబ్బైఐదు కాలేజీల ప్రిన్సిపాల్స్, ఐక్యుఎసి కో ఆర్డినేటర్స్ రెండువందల మందికి సమీక్షా సమావేశం జరిగిందని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు తెలిపారు. ఈ కళాశాలల అడ్మిషన్లు, వర్కులోడ్, సర్ప్లస్, పోస్టుల రిక్వైర్ మెంట్, సాంక్షన్ పోస్టులకు సంబంధించిన వివరాలు ప్రతి కాలేజినుండి సేకరించి అకడమిక్ అభివృద్ధి కొరకు సూచనలు ఇచ్చారు. మేజర్ సబ్జెక్ట్ యు.జి కోర్సులపై అవగాహన కల్గిస్తూ జనవరి నెలలో 24-25 అకడమిక్ సంవత్సరానికి అడ్మిషన్ల కొరకు క్యాంపైన్ చేయవలసిందిగా సూచించారు.తృతీయ సంవత్సరపు విద్యార్థుల ఇంటర్న్ షిప్ ను కళాశాలలు ఉపాధికల్పనక నుకూలంగా ప్రోత్సహించాలన్నారు. వెళ్ళబోయే కాలేజీలకు మంచి గుర్తింపు కొరకై తగిన సూచనలు ఇచ్చారు.అటానమస్ కాలేజీలలో నాల్గవ సంవత్సరం ఆనర్స్ కోర్సులను అమలు జరపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఆఫీసుకు సంబంధించిన ఎ.జి.ఒ.డా.తులసి, అకడమిక్ ఆఫీసర్లు డా.శ్రీధర్ డా.రామ్ జీ ,డా. విజయ్ కుమార్ గారు,నాల్గవ జోన్ ఆర్.జె.డి.లైన డా.డి.నాగలింగారెఢి గారు, డా.పి.బాబు పాల్గొని విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిరసన

**తంబళ్లపల్లె , మేజర్ న్యూస్ :**తంబళ్లపల్లె మండల కేంద్రంలో శుక్రవారం ఆటో కార్మికుల పొట్ట కొట్టే పథకాలు అమలు చేయొద్దనిప్రభుత్వానికి ఆటో యూనియన్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంకల్పించారన్నారు. దీంతో అక్కడ ఆటో కార్మికులు పరిస్థితి స్థితి దయనీయంగా మారిందన్నారు. ఈనేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి జనవరి 1 నుండి రాష్ట్రంలోనిమహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకాన్ని తీసుకొస్తున్నట్లు ప్రచారం జరుగుతోందన్నారు. ఇది పూర్తిగా ఆటో కార్మికుల దెబ్బతీసే పథకమేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా10 లక్షల కుటుంబాలు ఆటోరంగాన్ని నమ్ముకుని జీవిస్తున్నాయన్నారు. ఇప్పుడు ఈ పథకంతీసుకొస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు రమేష్, శంకర, ఆనంద్, కరీం,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.





# అన్నదానం పుణ్యకార్యం

– కూతురు శివ దుర్గ భవాని పుట్టినరోజు నాడు

– నిరాశ్రయులకు అన్నదానం కూన ఈశ్వర్ రెడ్డి..

**కడప మేజర్ న్యూస్ :** మనం నేర్పించేవి, మనం చూపించేవి మన పిల్లలకు కలుగుతాయంటూన్నా శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి, మానవత్వం నాతోనే కాదు నా పిల్లలకు కూడా అలవాటు నేర్పిస్తానంటూ కూన ఈశ్వర్ రెడ్డి లక్ష్మీదేవిల కూతురు శివ దుర్గ భవాని పుట్టినరోజు సందర్భంగా కొంతమందికైనా కడుపునిండా అన్నం పెట్టాలి అనే ఉద్దేశంతో కడప నగరంలోని కొత్త కలెక్టరేట్ సర్కిల్ లో నిరాశ్రయులు రోడ్డుపైన ఉన్నవారికి కుటుంబ సభ్యులు కలిసి అన్నదానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషిలోనూ మానవత్వం కలిగి ఉండాలని మనతోపాటు అందరూ బాగుండాలని శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు, అదేవిధంగా నా కూతురు శివ దుర్గ భవాని జన్మదినం సందర్భంగా కొంతమంది ఆకలి తీర్చాలి అనే ఉద్దేశంతో నిరాశ్రయులకు అన్నదానం చేయడం జరిగిందన్నారు, పుట్టినరోజులకు ఫంక్షన్లకు అనవసరమైన ఖర్చులు లేకుండా కొంత మందికైనా ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో ఇలా చేయడం జరిగిందని పేర్కొన్నారు, నాతోపాటు నా కుటుంబంలో ప్రతి ఒక్కరికి సేవా దృక్పథం కలిగి ఉండాలని నా పిల్లలతో అన్నదానం చేయించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ సలహాదారుడు శ్రీరామ స్వరాజ్య భజన బృందం అధ్యక్షుడు పోలు ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పదిమంది ఆకలి తీర్చాలి అనే మంచి సంకల్పంతో శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, తనతో పాటు తన కుటుంబ సభ్యులతో కూడా సేవ చేయించాలనుకోవడం అభినందనీ యమని కూన ఈశ్వర్ రెడ్డిని అభినందించారు, ట్రస్టు ద్వారా ఏదో ఒక రూపాన అభాగ్యులకు అనాధలకు సేవ చేస్తూ ఉండడం అభినందనీయమన్నారు, ఈ కార్యక్రమంలో సుమలత, సుధాకర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, గంగరాజు, శివ, కూన దేవ్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# రాజధాని లేకుండా చేసిన ముఖ్యమంత్రి జగన్‌ను సాగనంపాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** రాజధాని లేకుండా చేసిన ముఖ్యమంత్రి జగన్ ను సాగనంపాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. శుక్రవారం బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 44వరోజు మునిసిపాలిటీ పరిధిలోని 41వవార్డు కేశవనగర్, కుమ్మర కొట్టాలు, వెంకటేశ్వర్ల పేట హరిజనవాడ వీధులలో తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు,స్థానికనాయకులుమున్సిపల్‌మాజీవైస్‌చైర్మన్ చౌడం వెంకట కొండయ్య భోగా వీరయ్య బాలవీరయ్య కొంగతి సుబ్బారాయుడు నాగార్జున నాగభూషణంఆచారివీరారెడ్డికోరివేముల నాగయ్య బిబాబు బచ్చల వీరప్రతాప్ మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు పాములేటి నరసింహులు ద్వారసల గురివిరెడ్డి యర్రన్న సోమా బాలయ్య తలారి పుల్లయ్య బోనం గురివిరెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలన



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పురపాలక. సూపర్ ఇంటెండెన్ట్ ఇంజనీరు శ్రీనాథ్ రెడ్డి మునిసిపల్ పులివెందుల జగనన్న హౌసింగ్ కాలనీలో జరుగుతున్న సిమెంట్ రోడ్లు పనులతో పాటు పట్టణములో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. అనంతరం మునిసిపల్ కమిషనర్ వి వి నరసింహ రెడ్డి తో పాటు మునిసిపల్ ఇంజనీర్ లతో కలిసి మునిసిపల్ ఆఫీస్ నందు సమావేశం నిర్వహించారు. వీలయి నంత త్వరగా అన్ని అభివృద్ధి పనులనుపూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఇంజినీర్ చిదానంద రెడ్డి మరియు అసిస్టెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట..



**వల్లూరు మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన వల్లూరులోని శ్రీ కోదండ రామా లయంలో నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమాన్ని శుక్రవారం అంగ రంగ వైభవంగా నిర్వహించారు, ఈ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శ్రీ సీతారా ముల కళ్యాణాన్ని కనుల పండగ నిర్వహించారు. వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణ తంతును అర్చకులు నిర్వహించారు, ఈ ధ్వజ స్తంభం కళ్యాణ వేడుకను తిలకించేందుకు పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు పాల్గొన్నారు,ఈసందర్భంగాస్వామివారికిప్రత్యేకపూజలుజరిగాయి, అనంతరం ఇక్కడికి వచ్చిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..



# తృణధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు

– మిట్స్ కళాశాలలో ఆకట్టుకున్న తృణధాన్యాల మేళా



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ వారు "మిల్లెట్స్ మేళా"ను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల మిల్లెట్స్ ను ప్రదర్శించి వాటి ఉపయోగాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ శతాబ్దాలుగా మిల్లెట్లు మన ఆహారంలో అంతర్భాగంగా ఉన్నాయని,అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు, మిల్లెట్లు తక్కువ నీరు ఇన్‌పుట్ అవసరాలతో పర్యావరణానికి కూడా మంచివన్నారు. ఎం.బి.ఏ విద్యార్థులు అవగాహన కల్పించడం మిల్లెట్ల ఉత్పత్తి మరియు వినియోగాన్ని పెంచే ఆలోచనలు వివరించడం ఆనందంగా ఉందన్నారు. ఐక్యరాజ్యసమితి,భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు 2023ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించిందన్నారు. అయితే ఆధునిక ఆహారం మనజీవితాల్లోకి చేరడంతో ప్రకృతి ప్రసాదితాలను పక్కకు పెట్టామని,మనం తీసుకుంటున్న పాలియో డైట్ వంటి అనేక ఆధునిక ఆహారం ఆరోగ్యానికి హానికరమని,పోషకాహార నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారని ఆయన అన్నారు. శుద్ధి చేసిన ధాన్యాలు అధికంగా తీసుకోవడం వలన ఊబకాయం వంటి అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని అయితే తృణధాన్యాలు మంచి ఆరోగ్యకరమైన శరీరానికి హాని కలిగించని ఫుడ్ అని,తృణధాన్యాలు తినడం మధుమేహం,గుండె జబ్బులు,అధిక రక్తపోటుతో అనేక వ్యాధులను నివారిస్తుందన్నారు. భారత దేశంలో అధికంగా వినియోగించే తృణధాన్యాలు వరి,గోధుమ. అధికంగా వినియోగించే చిరు ధాన్యాలు జొన్నలు,సజ్జలు, రాగులు, జొన్నలు, సజ్జలు,కొర్రలు,రాగులు, సామలు, అరికెలు, ఊదలు,అవిసెలు వీటినే తృణ ధాన్యాలు అంటారు. వీటిలోని పిండి పదార్థాల వల్ల దైనందిన అవసరాలకుసరిపడా శక్తిని 70-80 శాతం ఇస్తాయని, అంతేకాదు ఇతర పోషకపదార్థాలైన మాంసకృత్తులు,కాల్షియం,ఐరన్,ప్రొటీన్లు,పీచు పదార్థాలు,బి కాంప్లెక్స్ విటమిన్లను కూడా అందజేస్తాయన్నారు. ఇవి మనిషికి వచ్చే రకరకాల వ్యాధులను దరిచేరనివ్వవన్నారు. విద్యార్థులు వీటి గొప్పదనం గురించి తెలుసుకొని అందరికి వివరించడం మంచివిషయమన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ఎం.బి.ఏ విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబును కలిసిన జయచంద్రరెడ్డి దంపతులు

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలం, కదిరినాధుని కోటకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి యువ నాయకుడు దాసరపల్లి జయచంద్ర రెడ్డి శుక్రవారం టీడీపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుని కలిశారు. కుప్పం పర్యటనలో భాగంగా వచ్చిన చంద్రబాబును జయచంద్ర రెడ్డి, సతీమణి కల్పనారెడ్డితో మర్యాదపూర్వకంగా కలిసి చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు జయచంద్రారెడ్డితో రెండు నిమిషాల్లో పాటు నియోజకవర్గ పరిస్థితులు అడిగి తెలుసుకున్నట్లు తెలియజేశారు. చంద్రబాబును కలిసిన వారిలో పారిశ్రామికవేత్త మంత్రి గిరిధర్ రెడ్డి, మార్క్రిరి ఆంజనేయ రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, శివారెడ్డి, హరిష్, అరుణ్ కుమార్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కొండ్రెడ్డి అశోక్ తదితరులు ఉన్నారు.





చంద్రబాబుతో జయచంద్ర రెడ్డి దంపతులు

# ప్రతి టిడిపి కార్యకర్త పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

జగన్ సొంత నియోజకవర్గంలో మార్పు తీసుకొస్తాం – బుగ్గయ్య చౌదరి – నవరత్నాలు నవ మోసాలు పుస్తకాల ఆవిష్కరణ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పనిచేస్తే, జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందుల మార్పు తప్పదని పులివెందుల నియోజకవర్గ పరిశీలకుడు టిడిపి నేత బుగ్గయ్య చౌదరి పేర్కొన్నారు. పులివెందులలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం నాయకులతో కార్యకర్తల టిడిపి కార్యచరణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బల్లోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. అలా పని చేసినప్పుడే 40 సంవత్సరాల చరిత్రను తిరగరాయొచ్చన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో తిరుగుబాటుమొదలైంది అన్నారు. చంద్రబాబు నాయుడు పులివెందులకువచ్చినప్పటి నుండి నియోజకవర్గంలో 75% మార్పు వచ్చిందన్నారు. ప్రతి కార్యకర్తకు టిడిపి పార్టీ అండగా ఉంటుంద న్నారు. ఎన్నికలుఆసన్నమవుతున్న తరుణంలో బాబు షూరిటీ,భవిష్యత్తు గ్యారంటీ బీటెక్ రవితో కలిసి అడిగేద్దాం కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. అనంతరంనవరత్నాలునవ మోసాలు పుస్తకాలను తూగుట్ల రాఘవరెడ్డి, ఏసు, మైసూరా రెడ్డి ,రఘునాథరెడ్డి, బాలస్వామి రెడ్డి ,గడ్డం అమర్, నాగిరెడ్డి, జగన్నాథ్ రెడ్డి, రామ్ గంగిరెడ్డి, అశోక్, కంచిరెడ్డిలతో కలిసి బుగ్గయ్య చౌదరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్నికల హామీలు జగన్ వైఫల్యాలపై తెలుగుదేశం పార్టీ ఒక పుస్తకాన్ని ముదిరింది అని జగన్ రెడ్డి చేసిన మోసాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని నిర్ణయిం చిందన్నారు. ఈ కార్యక్రమంలో జయ భరత్ రెడ్డి, బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి,నల్లగారి భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, కాశీం, అన్నా రెడ్డి ప్రసాద్ రెడ్డి, అక్కులు గారివిజయకుమార్‌రెడ్డి,విశ్వనాథ రెడ్డి, రమణారెడ్డి తదితరటిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరాశ జనకంగా సీఎం జిల్లా పర్యటన



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ దేవుడి నారాయణరెడ్డి

**జమ్మలమడుగు అర్బన్ మేజర్ న్యూస్ :** ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటన జమ్మలమడుగు ప్రజలకు నిరాశ జనకంగా మారిందని ఇక్కడి ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూశారు ఇది ఆయనకు జిల్లాలో ఆఖరి పర్యటన అని తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ దేవగుడినారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేక రులకు నిర్వహించిన సమా వేశంలో నారాయణరెడ్డి మాట్లా డుతూ గండికోట బాధితులు. స్టీల్ ప్లాంట్ బాధితులు రాజోలుముంపు బాధితులు. ఏసీ సిమె ంట్‌బాధితులు. అగ్రిగోల్డ్ బాధితులు రైతులు చాలా ఆశలు పెట్టుకున్నారు అన్నారు. తన పర్యటన ద్వారా పైన పైన పేర్కొన్న వాటిపై ప్రజలు రైతులు ఆశలు పెట్టుకున్నారు గండికోట టూరిజం స్టీల్ ప్లాంట్ పనులకు నిధులు కేటాయిస్తారు అనుకు న్నారు ఆ ఆశలు నిరాశలు అయ్యాయన్నారు, క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రకటించి నా పర్యటన పూర్తి చేసిన వీటిపై ఒక ప్రకటన కూడా చేయలేదు స్థానిక ప్రజాప్రతి నిధులు ఇక్కడి సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాల్సి ఉందని కూడా ఉందని వారికి అనిపించలేదు గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన జిల్లా పర్యటనలకు వచ్చినప్పుడు మైలవరం గండికోట జలాశయాల మీదుగా వెళుతూ పరిశీలించి పరిశీలించి అధిక అధికారులతో చర్చించేవారు కనీసం ప్రతిపక్షాలు ధర్నాలు పాదయాత్రలు చేసి ప్రజలను జాగృతం చేసి కనీసం మిగిలిన మూడు మాసాలలోనైనా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై ప్రతిపక్షంగా తెదేపా తరఫున మేము పోరాడుతామన్నారు స్థానిక తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇంటి స్థలాల పట్టాలిస్తాం

– ఆర్డిఓ మధుసూదన్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** కడప కడప కర్నూలు జాతీయ రహదారి చెన్నూరు కొత్తరోడ్డు వద్ద జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఇండ్లు,ఇంటి స్థలాలు కోల్పోయిన బాధితులకు త్వరలోనే ఇంటి పట్టాలు అందజేస్తామని ఆర్డిఓ మధుసూదన్ అన్నారు.శుక్రవారం ఆయన మండలంలోని కనపర్తి గ్రామ పొలాల్లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ బాధితులకు సంబంధించిన సమస్యలను అలాగే జాతీయ రహదారిలో అసంపూర్తిగా నిలిచిపోయిన పనుల గురించి ఆర్డీవో దృష్టికి తీసుకెళ్ళి వివరించారు.కాగా ఈ విషయాలపై ఆర్డిఓ మాట్లాడుతూ కమలాపురం శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు జాతీయ రహదారి కొత్తరోడ్డు వద్ద గల సమస్యలను, అలాగే రోడ్డు విస్తరణలో భాగంగా నష్టపోయిన బాధితులకు ఇంటిస్థలాలను ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా కనపర్తి లేఅవుట్లలో స్థలాలను పరిశీలించడం జరిగిందన్నారు.అక్కడ జగనన్న లేఅవుట్లకు సంబంధించి 987 మందికి ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని అందులో 53 మంది తమకు ఇంటి స్థలాలు వద్దని పట్టాలు వెనక్కి ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.అయితే గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా మరో 24 మంది ఇంటి స్థలాలకు దరఖాస్తు చేసుకోగా అర్హులైన వారికి ఇంటి స్థలాలను కేటాయించడం జరిగిందన్నారు. జాతీయ రహదారి విస్తరణలో ఇండ్లు ఇండ్ల స్థలాలు కోల్పోయిన బాధితులు 256 మంది ఉండగా, స్థానికంగా 76 మంది లేరని మిగిలిన 180 మందికి ఇంటి స్థలాలు కేటాయించడం జరుగుతుందన్నారు.ఇందుకు సంబంధించిన లేఅవుట్ కూడా తయారు చేయడం జరుగుతుందన్నారు.వీరికి ఇచ్చే స్థలాలు ఎగువ ప్రాంతంగాఉండిఇంటికి అనువుగా ఉండే విధంగా స్థలాలు కేటాయించడం జరుగుతుంద న్నారు. అంతేకా కుండా జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పెండింగ్ లో ఉన్న సర్వీసు రోడ్లు, డ్రైనేజీ పనులు, అలాగే బస్ షెల్టర్ అన్ని కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పనులు తొందరగా జరిగే విధంగా చూడడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, ఎంపీటీసీ రఘురాంరెడ్డి, తాహశీల్దార్ పఠాన్ అలీ ఖాన్, సర్వేయర్ సోమశేఖర్,హౌసింగ్ ఏఈ మేనిల్, ఆర్ఐ,విఆర్ఓలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కార్మిక నాయకులు




**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో శుక్రవారం రోజున మున్సిపల్ ఆఫీస్ వద్ద చేస్తున్న ధర్నాలు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య పాల్గొని కాంగ్రెస్ పార్టీ తరఫున మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల వెంటే కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు.కార్మిక సంక్షేమ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుగా నిలుస్తుంది అన్నారు.2019 ఎలక్షన్ల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఇప్పుడు మాట తప్పడం భావ్యం కాదని వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి ఒక్క రంగంలో కార్మికుల సమ్మెబాట పట్టడం వైసిపి ప్రభుత్వానికి సిగ్గుచేటని వారు ఘాటు విమర్శలు చేశారు.ఈ కార్యక్ర మంలో టాక్సీ యూనియన్ స్టేట్ కోఆర్డి నేటర్ హబీబుల్లా, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మధు రెడ్డి,జిల్లా కార్మిక నాయకులు షాబుద్దీన్, కిషోర్, రాజేష్, రాజశేఖర్, మల్లీ, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, నందిమండలం వెంకటసుబ్బయ్య, నగర మహిళా అధ్యక్షురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# అందుల కుటుంబానికి అండగా ఉంటాను

– జనసేన నియోజకవర్గ కార్యదర్శి డాక్టర్ నాగార్జున


అందులకు నిత్యవసర సరుకులతో పాటు ఆర్థికంగా సహకారం అందిస్తున్న డాక్టర్ నాగార్జున

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** అందుల కుటుంబానికి జనసేన తరుపున అండగా ఉంటామని జె.ఎస్.పి నియోజకవర్గ కార్యదర్శి నల్లంశెట్టి నాగార్జున తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక దిగువపట్నం కాలనీ మాత వాటర్ ప్లాంట్ వీధిలో గల అందుల కుటుంబానికి జనసేన ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు వితరణ చేశారు. ఈ సందర్భంగా నల్లంశెట్టి నాగార్జున మాట్లాడుతూ నియోజకవర్గ అధ్యక్షులు అల్లం సూర్య నారాయణ ఆదేశాల మేరకు తన సొంత డబ్బులతో దన్నవాడ హాజీవల్లి,దన్నవాడ ఆదాంబి ఇద్దరు అన్న చెల్లెలకు ఆర్థికంగా కుటుంబ పోషణకు రెండు నెలలకు అవసరం అయ్యే సరుకులను వితరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. వీరు ఇద్దరు పుట్టుకతోనే గుడ్డివారు కావడం, వీరిని అమ్మ దస్తగిరి (62)మగ దిక్కు లేకపోవడంతో ఆమె చూసుకోవడం జరుగుతుం దని తెలిసి బాదేసిందన్నారు. ఇద్దరికి వచ్చే పింఛన్ తో జీవనం సాగిస్తు న్నారని స్థానికులు తెలిపారన్నారు. గుడ్డి అమ్మాయి అని తెలిసి ఒకడు పెళ్లి చేసుకొని పాప పుట్టాక వెళ్లిపోయారని వారు ఆవేదన చెందుతూ మా అమ్మ లేకుంటే మమ్మల్ని చూసుకొనే వారు ఏవరో అర్థం కావడం లేదని వారు అంటుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. వారికి వైద్య పరంగా ఏదైనా అవసరం ఉంటే, తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సహకారం అందించడానికీ సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాటే మాకుశిరోధార్యంఅనితెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రోగ్రాం కమిటీ మెంబర్ పవన్ కుమార్, జనసైనికులు టీ.హరినాథ్ రెడ్డి, ఆవుల వినయ్ కుమార్,షేక్‌మహబూబ్ భాష, అల్ల బకాష్, షాకీర్ భాష, సుధాకర్, వలీ , ఆర్.వలీ పి. విజయ రాజు, బిర్రుజాషువ,మంచాలచెన్నయ్య,మట్టే పల్లి కన్నయ్య,జీ.రాజశేఖర్‌రాజుజనసైనికులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగవంతం చేయండి



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీలో చేపట్టవలసిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున్‌రెడ్డిమున్సిపల్ అధికారులను ఆదేశించారు. రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీకి సమస్యలను గుర్తించి వార్డు కౌన్సిలర్లతో సంప్రదించి పెండింగ్ ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు మునిసిపాలిటీ పరిధిలో ఎటువంటి ప్రభుత్వ కార్యక్రమం జరిగిన ముందుగా వార్డు కౌన్సిలర్లకు మున్సిపల్ సిబ్బంది వారికి సమాచారం తప్పనిసరిగా ఇవ్వాలని వారు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# కాపు సంక్షేమసేన అన్నమయ్య జిల్లా యువసేన ఉపాధ్యక్షులుగా అబ్బీగారి గోపాల్ నియామకం



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాష్ట్ర సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు చేగుండి జోగయ్య సూచనల మేరకు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానం ప్రకారం మిమ్ములను కాపు సంక్షేమ సేన కే ఎస్ ఎస్ రాజంపేట యూత్ అన్న మయ్య జిల్లా యువసేన ఉపాధ్యక్షులుగా అబ్బీగారి గోపాల్ నియమించడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ కాపు సంక్షేమ సేన సంస్థ యొక్క ఆశయాలను సిద్ధాంతాలకు కట్టుబడినాకుఅప్పగించినబాధ్యతలనుసక్రమంగానిర్వహించడం జరుగుతుంది అన్నారు. నియామక పత్రం అందించిన తిరుమల రావుకి (అలియాస్ బాబ్జి), ఏంటో శ్రీనివాస్ యాదవ్ వెల్లటూరు శ్రీనివాస్ రాజు కి శ్రీమతి రెడ్డి రాణికి బుద్ధా శరత్ బాబు, నరసింహ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.

# రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న శ్రీ నలందా విద్యార్థులు

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న శ్రీ నలందా విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. కడప నగరంలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో ఈనెల 28, 29 తేదీల్లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో భాగంగా 28వతేదీసాయంత్రంశ్రీనలందపాఠశాల విద్యార్థులతో ఏర్పాటు చేసినటువంటి సాంస్కృతికార్యక్రమాలుచూపరులను ఎంతగానో ఆకొట్టుకున్నాయని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణస్వామి పాఠశాల కరస్పాండెంట్ బాలు గారి వెంకటసుబ్బయ్యలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి , సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్ రెడ్డి, సిద్దవటం, కడప మండలాల విద్యాశాఖ అధికారులు శంకరయ్య, పాలెం నారాయణ తదితరులు పాల్గొని ఈ విద్యార్థులను అభినందించారని వారు తెలిపారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్విరామంగా ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు



## – అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో నిర్విరామంగా ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం లయన్స్ కంటి ఆసుపత్రి నందు 21 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించడం జరిగిందన్నారు.స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రి నందు చికిత్సలు పూర్తి చేసుకున్న వారికి మరోసారి దృష్టి పరీక్షలు పూర్తి చేసి వారి స్వగృహాలకు పంపడం జరిగిందని చెప్పారు.గురువారం ఆసుపత్రిలో జరిగిన శిబిరంలో కంటిలో శుక్లం వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా క్యాట్రాక్ సర్జరీలు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ అందత్వాన్ని రూపుమాపే లక్ష్యంగానే లయన్స్ క్లబ్ సేవలను ముందుకు తీసుకెళు న్నామన్నారు.ఇందు కోసం పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేసి, అందులో దృష్టి సమస్యలు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి వారి లోపాలను అధిగమించేలా అవ సరమైన శస్త్ర చికిత్సలు,కంటి అద్దాలు,మందులను అందజేసి లయన్స్ క్లబ్ కంటి వెలుగులు ప్రసాదిస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో ఎంజేఫ్ పిఆర్‌ఓ లయన్ గౌతమ్ రెడ్డి,లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ లయన్ భాస్కర్ నాయుడు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితులు అరెస్ట్...

**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండలంలోని చౌడసముద్రం సమీపంలో గురు వారం బిజెపి రాష్ట్ర కో–ఆపరేటివ్ సెల్ జాయింట్ కన్వీనర్ బి గోపాల్ రెడ్డి పై తిమ్మ శేఖర్,మహేశ్వర్ రెడ్డిలు దాడి చేసిన విషయం తెలిసిందే.ఈ కేసులో నిందితులైన తిమ్మశేఖర్, మహేష్ రెడ్డి,మహమ్మద్ షరీఫ్, ప్రశాంత్ లను శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో తంబళ్లపల్లి రోడ్డులోని పాత ములకలచెరువు బస్టాప్ వద్ద ఎస్సై గాయత్రి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వీరిని విచారించగా బిజెపి కార్యక్రమాలు సమాచారం శేఖర్ కుఇవ్వకపోవడంతోగోపాల్‌రెడ్డిపై కక్ష పెంచుకు న్నాడు.ఇదే అదునుగా భావించిన శేఖర్ గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వస్తున్న గోపాల్ రెడ్డి పై స్నేహితులతో కలిసి దాడికి పాల్పడినట్లు నిందితులుతెలిపారు.ఈకేసులో నిందితులపై హత్యా యత్నం కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై గాయత్రి తెలిపారు.



నిందితులను అరెస్టు చూపుతున్న ఎస్సై గాయత్రి

# దర్గాలో మిస్సింగ్ అయిన విలువైన వస్తువులపై విచారణ జరపండి

## – జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లాకు ఫిర్యాదు



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : పీలేరు నియోజ కవర్గం,గుర్రంకొండ మండలం,మర్రిపాడుకు చెందిన హఫీజ్–ఏ–మహమ్మద్ సయ్యద్ మహబూబ్ బాషా ఖాద్రీ శుక్రవారం మదనపల్లె పట్టణం 14వ వార్డు వైఎస్సార్ సిపి పార్టీ ఆఫీసుకి చేరుకొని అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లాను కలవడం జరిగింది.ఈ సందర్భంగా అయన దర్గాలో రెండు విలువైన, ముఖ్యమైన వస్తువులు గత ఏడాది నుండి కనబడకుండా పోవడంపైన రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.తాను అనారోగ్యంతో వున్న సమయంలో వైద్యం కోసం బెంగుళూరుకు వెళ్లానని ఆ సమయంలో ఈ ముఖ్యమైన వస్తువులు మిస్సింగ్ కావడంపై వక్ఫ్ బోర్డు చైర్మన్ మరియు వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు.దర్గాలో విలువైన వస్తువులు మిస్సింగ్ పైన సమగ్ర విచారణ జరిపించి వాటిని తిరిగి దర్గాకు అప్పగించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఫిర్యాదుపై అన్న మయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా స్పందిస్తూ తమ దృష్టికి వచ్చిన సమస్యను సంబందించిన అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే హఫీజ్ ఏ.మహమ్మద్ సయ్యద్ మహబూబ్ బాషా ఖాద్రీని శాలువతో సన్మానించి గౌరవించడం జరిగింది.సమస్య త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అలుపెరుగని కృషి

## – జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షులు చల్లా జాన్ మార్క్




**మదనపల్లె,మేజర్‌న్యూస్** : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అలుపెరగని కృషి చేస్తానని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ ఓ.బీ.సీ అధ్యక్షులుగా చల్లా జాన్ మార్క్ (చల్లా నాని) పేర్కొన్నారు.శు క్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మదనపల్లి నియోజక వర్గం నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా నాని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి పదవులు లభిస్తాయ నడానికి తానే నిదర్శన మన్నారు. తనకు అన్నమయ్య జిల్లా ఓ.బీ.సీ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,రాష్ట్రమీడియా చైర్మన్ తులసిరెడ్డి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం,రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎన్.చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర ఓ.బీ.సీ చైర్మన్ మూలా వెంక ట్రావు,డీసిసి అధ్యక్షులు షేక్ అల్లాబకాష్, మదన పల్లి నియోజ కవర్గం నాయకులు ఎస్. రెడ్డి సాహెబ్,సురేంద్ర రెడ్డిలకు పేరుపేరునా కృత జ్ఞతలు తెలుపుతున్నా నన్నారు. అదేవిధంగా అన్న మయ్య జిల్లాలో బిసిలను ఏకం చేసి పార్టీ పురోగతికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. అనంతరం ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ చల్లా నానిని అన్నమయ్య జిల్లా ఓబీసీ అధ్యక్షులుగా నియ మించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ పదవికి నాని అన్నివిధాలా అర్హుడ న్నారు.పార్టీ కార్యక్రమాల్లో నానిఎంతోచురుగ్గాపాల్గొంటారనికితాబు నిచ్చారు. ఆయన తనకు అందివచ్చిన ఈ అవకా శాన్ని చక్కగా సద్విని యోగం చేసుకొని భవి ష్యత్తులో మరిన్నిఉన్నతపదవులుఅలంకరించాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వెంకట రమణ,మహమ్మద్ అలీ పాల్గొన్నారు.

# దేవరకొండ లక్ష్మీ నరసింహస్వామి పాదయాత్రను జయప్రదం చేయండి

**చిట్వేలి మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం దేవరకొండలో వెలసిన లక్ష్మీనరసింహ స్వామి గుడి నుండి ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము మహాపాదయాత్ర జరుగును నేడు ఐదవ మహాపాదయాత్రలో వేల మంది పాల్గొని స్వామివారికి భక్తితో దేవరకొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ప్రాంగణం నుండి పాదయాత్రగా పెంచలకోనకు బయలుదేరారు నేడు చిట్వేలి ప్రాంతానికి పాదయాత్రతో స్వామి వారిని ఊరేగింపుగా తీసుకురావడం జరిగింది ప్రజలు తండోపతండాలుగా స్వామివారికి కాను



కలు సమర్పిస్తూ భక్తిలో పరవశం అయిపోయారు ప్రతి సంవత్సరం జరిగే పాదయాత్రకు ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ పాల్గొని పాదయాత్రను జయప్రదం చేయవలసిందిగా ఆలయ ధర్మకర్తలు తెలియ జేశారు పాదయాత్రలో పాల్గొనే భక్తులందరికీ ఉదయం అల్పాహార విందుతోపాటు మధ్యాహ్నం రాత్రిలో భోజన సౌకర్యం కూడా కల్పించబడు తుందని తెలియజేశారు ఈరోజు ఆర్టీసీ డ్రైవర్ వెంకట నరసయ్య ఆలూరు మహేశ్వర యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహార విందును మధ్యాహ్నం రాజగుంట క్రాస్ రోడ్ వద్ద వెలసిన అభయాంజనేయ స్వామి దేవాలయము దగ్గర భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది భక్తులు అందరికీ ఆహ్వా నమేనని ఆలయ ధర్మకర్తలు తెలియజేశారు

# పేదల జీవితాల్లో వెలుగు నింపడం కోసం టీడీపీ అధికారంలోకి రావాలి



**పీలేరు మేజర్ న్యూస్**: అన్నమయ్య జిల్లా:పీలేరు పేదలకు చేయూత నివ్వడం వారి జీవితాల్లో వెలుగులు నింపడం కోసం మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి రావాలి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.ఆయన పీలేరు పట్టణంలోని పాలాలవీధి పెద్దమసీదువీధి,జండా మానువీధి బలిజ వీధి, తదితరులు ప్రాంతాల్లో బాబు షూరిటీ–భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా కరపత్రాలు పంచారు.ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అందించి,పండుగ కానుకలతోపాటు వారికి అన్ని విధాలుగా అదు కొని సంపన్నులు చేయడమే తెలుగుదేశంపార్టీ లక్షమని అన్నారు.తెలుగుదేశం పార్టీహయాంలోపెట్టినసంక్షేమపథకాలు జగన్ రెడ్డి రద్దు చేసి ప్రజలకుమోసం చేశారని,టీడీపీ అధికారంలోకి రాగానే వాటిని పునరుద్ధరణ చేసి మరిన్ని కొత్తపథకాలతో మీ ముందుకు తీసుకో రావాలన్నదే చంద్రబాబు సంకల్పమని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ–జనసేన నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, మహిళా సంఘాలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

# అన్ని విధాల అభివృద్ధి చంద్రబాబుతోనే

## టీ టిఫిన్ వ్యాపారస్తులతో కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఆర్ మాధవి రెడ్డి..



**కడప బ్యూరో మేజర్ న్యూస్** : ప్రజలు అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కడప నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ఆర్ మాధవి రెడ్డి అన్నారు, కడపఆర్టీసీ బస్టాండ్ దగ్గర బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పథకాల గురించి వివరించారు, ప్రజలు అన్ని విధాల అభివృద్ధి చెందుతారని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంబేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉదయగిరి వెంకటసుబ్బయ్య

**రాయచోటి, మేజర్‌న్యూస్:** సంబేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉదయగిరి వెంకటసుబ్బయ్య శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో నాపై ఎంతో నమ్మకంతో మండల బాధ్యతను అప్పగించిన షేక్ అల్లా బకష్, నానియామకాన్ని సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్‌లకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఎప్పటికప్పుడు సమా చారం అందిస్తూ ప్రోత్సహిస్తూ, రాజకీయంగా నా ఎదుగుదలకు, ఈ పదవి రావడానికి సహకరించినడిసిసి చీఫ్ అమీర్ భాష, టౌన్ ప్రెసిడెంట్ ఖాదర్ ఖాన్‌లకుకృతజ్ఞతలు చెప్పారు.రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా శక్తివంచన లేకుండా పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అమీర్ భాష, మంజునాథ, నరేష్, ఖాదర్ ఖాన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మండల అధ్యక్షుడుగా నియామక పత్రాన్ని అందుకుంటున్న వెంకటసుబ్బయ్య

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందాలి

– గడపగడపకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బి. కొత్తకోట మండలం బడికాయల పల్లిపంచాయతీలోని చెరువు ముందరపల్లి, ఓబిశెట్టిపల్లి, జింకదాట్లపల్లి, చేదభావి పల్లి, వలసగుట్టపల్లి, గురికానిపల్లి, బడిగెద్దుల పల్లి, యాదగిరి పల్లి, చింతమాకులపల్లి, గ్రామాల్లో గడపగడపకు మన ఎమ్మెల్యే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి గ్రామాల్లో పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి వచ్చిన పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. రాష్ట్ర అభివృద్ధి, అర్హులందరికీ సంక్షేమం అందాలంటే వైఎస్సార్సీపీ ప్రభుత్వం తోనే సాధ్యమని ప్రజలకు తెలియజేశారు. అలాగే గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో వైయస్సార్సీపీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, ఎంపీడీవో శంకరయ్య, వైసిపి మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అదెప్ప, ఎంపీటీసీ సుబ్బయ్య, ట్రాన్స్ కో ఏఈ గిరి, పీఆర్ ఏఈ రజిని, హౌసింగ్ ఏఈ లావణ్య, పంచాయతీ సెక్రటరీ నాగ పద్మజ, ఆర్ఐ బాలాజీ, వైసీపీ నాయకులు రెడ్డీశ్వర్‌రెడ్డి శేఖర్, బాబురెడ్డి, రవి నాయుడు, అమర్నాథ రెడ్డి, నరసింహులు నాయుడు, వాలంటీర్లు, సచివాలయసిబ్బంది, వైసిపి నా యకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞలైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలి

మాజీ జెడ్పిటిసి వైసిపి మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించి వారికి మెరుగైన సదుపాయాలను అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పిటిసి మండల వైసిపి కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి అన్నారు, శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ఇంకా ఎవరైనా అర్హులు ఉండి సంక్షేమ పథకాలు రాకపోతే వారికి అందేలా చూడాలన్నారు. వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి సరఫరా ఇతర సౌకర్యాలు కల్పనకు కృషి చేయాలని తెలిపారు. రెవిన్యూ, విద్యుత్ సమస్యలు తదితర వాటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారం చేయాలన్నారు. ప్రస్తుతం రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కార మార్గం చూపాలన్నారు, రబీ సాగు పంట నమోదుపై మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతితో వివరాలు అడిగి తెలుసుకున్నారు, అనంతరం ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు తెలిపిన సమస్యలపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఆ సమస్యలను పరిష్కరించాలన్నారు, కూలీలకు పనులు కల్పించేందుకు ఉపాధి హామీ ద్వారా ప్రణాళికలు రూపొందించడం పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ రేషన్ తదితర అంశాలపై చర్చించారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శంకర్ రావు, పిఓపిఆర్డి ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ పవన్, మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి, ఏపీఒ సుధారాణి, ఆర్డబ్ల్యూఎస్ ముజీబ్, హౌసింగ్ ఏఈ, మెడికల్ డిపార్ట్మెంట్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..



## నందమూరి యువసేన క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** నందమూరి యువసేన 2024 క్యాలెండర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ ముక్తియార్, టౌన్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, 23,24వార్డ్ ఇంచార్జి %డ%టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఖలీల్ భాషా, తెలుగు యువత జిల్లా కార్యదర్శి రామా నాయుడు, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి టప్పా మహబూబ్ బాషా, టీడీపీ జిల్లా కార్యదర్శి సిద్దయ్య, సీబీఎన్ ఆర్మీ పట్టణ అధ్యక్షులు వెంకట సుబ్బయ్య, నందమూరి సేవాసమితి అధ్యక్షులు సుదర్శన్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుర్రప్ప యాదవ్, మచ్చ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన మల్లిక అనే ఆవిడకు బ్రెయిన్ ట్యూమర్ ఉందని ఆపరేషన్ కొరకు 5 లక్షల రూపాయలు ఖర్చవుతుందని మావద్ద 500 రూపాయలు కూడా లేని బీద స్థితిలో ఉన్నామని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వద్దకు వచ్చి తెలుపుగా వెంటనే స్పందించిన ఆయన ఆరోగ్యశ్రీ కి సంబంధించిన సీఎంఓ ఆఫీసుకు ఫోన్ చేసి 3 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి ని తెప్పించితనసొంతడబ్బులు1లక్ష50వేలఆపరేషన్‌చేయించు కోని సంతోషంగా తిరిగి రావాలని వివరించారు. అందుకు ఆ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్ రెడ్డి, శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్ రెడ్డి, కమాల్ భాష, కో ఆప్షన్ మల్లికార్జున యాదవ్, మూడవ వార్డు ఇంచార్జ్ కృష్ణార్జున రెడ్డి పాల్గొన్నారు.




సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి

– నాడు-నేడు, అమ్మఒడి, జగనన్న విద్యా కానుక ద్వారా మెరుగైన విద్యాబోధన

**వేంపల్లె మేజర్ న్యూస్:** పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని జడ్పీటీసీ ఎమ్.రవి కుమార్ రెడ్డి, ఏపిఐఐసి డైరెక్టర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన థర్మకూల్ వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ, అమ్మ ఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాల ద్వారా పేద విద్యార్థులకు అండగా నిలుస్తోందన్నారు. అలాగే నాడు-నేడు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి అధునాతన భవనాలు, మౌలిక వసతులు, సౌకర్యాలు, డిజిటల్ లైబ్రరీ, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడటమే సిఎం జగన్ ఆశయ లక్ష్యమని చెప్పారు. అందుకు తగిన విధంగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నారు. సిఎం జగన్ జన్మదిన వేడుకల్లో భాగంగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేద విద్యార్థుల కోసం వాటర్ బాటిల్ పంపిణీ చేశారని, ప్రతి విద్యార్థిని బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలతో స్థిరమైన స్థానాన్ని కైవసం చేసుకోవాలన్నారు. తమ తల్లిదండ్రుల కలలను సాకారం దిశగా, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విద్యా సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుంటూ మంచి ఉత్తీర్ణత, మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాబా షరీఫ్, ఎంపిటిసి పఠాన్ రహంతుల్లా, హెచ్ఎం నారాయణమ్మ, ఉపాధ్యాయులు చెరుకూరు శ్రీనివాసులు, వైకాపా యువనేత విశ్వనాథ్, తదితర ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.



## మాటలు అంగన్వాడీలకు, మూటలు వైకాపా నేతలకా

ప్రభుత్వం పై సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి. ఓబులు ధ్వజం



ప్రసంగిస్తున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్** : అంగన్వాడీల కు ప్రభుత్వం తెలంగాణ కన్నా అదనంగా వేయి రూపాయలు ఎక్కువ ఇస్తాం ,మూడు నెలల తర్వాత వేతనాలు పెంచుతాం ,సమ్మె చేయడం కరెక్ట్ కాదు సమ్మె విరమించండి అంటూ కేవలం మాటలతో సరిపెట్టి ,శాసన సభ్యుల కు మూడు సార్లు వేతనం పెంచుకొన్నారని కావున మాటలు అంగన్వాడీల కు ,మూటలు మీ ప్రజాప్రతినిధులకా అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు ప్రశ్నించారు.శుక్రవారం ఆయన లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్టులలోని అంగన్వాడీల సమ్మె 18వ రోజు నిరాహార దీక్షల సంధర్భంగా శిబిరానికి హాజరై అంగన్వాడీల సమ్మెనుద్దేశించి మాట్లాడారు.అనంతరం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి గత18 రోజులుగా సమ్మె చేస్తుంటే చూసిచూడనట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు.ధరలు విపరీతంగా పెరిగాయని,అంగన్వాడీల కిచ్చే వేతనం ,బిల్లులు సకాలంలో రాక అప్పుల తో మానసిక వేదన పడుతున్నారన్నారు. ధరలకనుగుణంగా కనీస వేతనం26 ఇవవకపోయినా మీరిచ్చిన మాట ప్రకారం తెలంగాణ అంగన్వాడీల కన్నా అదనంగా వెయ్యి రూపాయల ఎక్కువ ఇస్తానని ఓట్లు వేయించుకుని అధికారం చేపట్టి పనిభారం పెంచి జీతాలు పెంచకపోవడం సిగ్గుమాలిన చర్య గా పేర్కొన్నారు.వీరబల్లి కలకడ ప్రాంతాలలో వైసీపీ నాయకులే సమ్మె విరమించమని రాజకీయ వేధింపులు ఆపకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు.శాసన సభ్యుల సిపారసు లేకుండా అంగన్వాడీ ఫోస్టులు కానీ, హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వడంలేదని వీరికి వచ్చే ఎన్నికల లో బుద్ధి చెప్పాలన్నారు.లబ్ధిదారుల కు నాణ్యమైన గుడ్లు,పాలు,పౌష్టికాహారం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభువ ఉద్యోగులంటూ జీతం తక్కువిచ్చి, సంక్షేమ పథకాలకు అనర్హులు గా ముద్రవేసి అంగన్వాడీల ను ఆర్థిక సామాజిక దోపిడీకి గురి చేస్తున్నారన్నారు. నాణ్యమైన సెల్ ఫోన్ లు ఇవ్వలేదన్నారు.ప్రజలకు సేవ చేస్తూ తమ పిల్లలను సరైన చదువులువైద్య అవసరాలు భారమై జీతాలు పెంచమని గత ఐదేల్లుగా విన్నవించినాఫలితంలేదని,అంగన్వాడీలపోరాటాలను చులకన చేసిమాట్లాడితే చంద్రబాబును మాజీ సీయంగా 13 సంవత్సరాలు అధికారానికి దూరం చేసిన అంగన్వాడీల పోరాట చరిత్ర ను ప్రభుత్వానికి గుర్తు చేశారు.భవిష్యత్ లో అంగన్వాడీల ఉద్యమాన్ని జీతాలు పెంచే వరకు లబ్ధిదారులతోనూ ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల మద్ధతు కూడగట్టి సమ్మెను తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లాప్రధాన కార్యదర్శిఎ. రామాంజులు,లక్కిరెడ్డిపల్లిప్రాజెక్టుఅధ్యక్షప్రధానకార్యదర్శులు జె. సుకుమారి,యస్ .ఓబులమ్మ లక్ష్మిదేవమ్మ ప్రభావతి రెడ్డెమ్మ శ్రీవాణి విజయ చిట్టెమ్మ ఇరగమ్మ రుక్మిణమ్మ ,లతో పాటు గాలివీడు లక్కిరెడ్డిపల్లి రామాపురం అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు మినీ వర్కర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## 18వ రోజులుగా అంగన్వాడీ సమ్మె, ప్రభుత్వం మమ్ములను పట్టించుకోని వైనం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరులో అంగన్‌వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో 18వ రోజు సమ్మెలో భాగంగా రైల్వే కోడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదురుగా నిరసన ప్రదర్శన కొనసాగుతోంది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ అంగన్వాడీల రాష్ట్ర నాయకులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకుఈ సమ్మెను కొనసాగిస్తామని వారు తెలిపారు. రాష్ట్రంలోనిఅన్నిరాజకీయపార్టీలుసంఘీభావం తెలిపాయని అన్నారు. అధికార పార్టీనాయకులువిన్నపాలువిన్నవించినాపట్టించుకోవడంలేదనివారు తెలిపారు.



# దేశంలో క్రమంగా బలం పుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీ

– కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ నాయక్



**మదనపల్లె,మేజర్ న్యూస్** : భారతదేశంలో గల పార్టీలలో కల్లా కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఎంతో ఘనమైందని మదనపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుక్యా రాజశేఖర్ నాయక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 139 సంవత్సరాలు పూర్తి చేసుకుని 140వ వసంతంలోకి అడుగుపెట్టడం శుభ సూచకమన్నారు.భారత స్వాతంత్ర సంగ్రామంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర అమోఘమైందన్నారు.భారత స్వతంత్రానంతరం జవహర్ లాల్ నెహ్రూ కాంగ్రెస్ పార్టీ తరఫున దేశానికి తొలి ప్రధానిగా ఎంపికయ్యారన్నారు.జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పి.వి.నరసింహారావు, మన్మోహన్ సింగ్ తదితర ప్రధానులు అనేక సంస్క రణలు తీసుకొచ్చి దేశ అభివృద్ధికి పాటుపడ్డారని కొనియాడారు.అదే స్ఫూర్తితో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడోయాత్ర కాంగ్రెస్ శ్రేణుల్లో స్ఫూర్తి నింపిందన్నారు.ఈ యాత్రతో రాహుల్ గాంధీ ప్రజలతో మమేకమయ్యారన్నారు.వచ్చే ఏడాది జరిగే దేశ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని, తద్వారా రాహుల్ గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపడతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లా బకష్,మదనపల్లి నియోజకవర్గం నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## కురుబకుల ప్రతిష్టను మరింత పెంచడమే లక్ష్యం

– ఏపీ కురుబ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు స్పష్టం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సమాజంలో కురుబకుల ప్రతిష్టను మరింత పెంచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ,కురుమ,కురువ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు స్పష్టం చేశారు.శుక్రవారం కురువంకలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ మూడవసారి రాష్ట్ర అధ్యక్షునిగా తనను ఎన్నుకొన్ననందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ నెల 26వ తేదిన మదనపల్లె పట్టణం,బైపాస్ రోడ్డు,రామతులసమ్మ కళ్యాణ మండపం నందు శ్రీశ్రీశ్రీ భక్త కనకదాసు 536వ జయంతి వేడుకలు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ,కురుమ,కురువ సంఘం 8వ వార్షికోత్సవ వేడుకలు మరియు రాష్ట్ర సంఘం జనరల్ బాడీ మీటింగుకి రాష్ట్ర నలుమూలల నుండి రాష్ట్ర కర్యవర్గ సభ్యులు మరియు భారత దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి కురుబ, కురుమ,కురువ కుల పెద్దలు, నాయకులు,ప్రముకులు పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ముఖ్యంగా తన ఆహ్వానం మేరకు ఈ వేడుకలకు హాజరైన మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య, తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటు న్నానన్నారు. గతంలో కురువ అనే పదాన్ని కొందరు అభ్యర్థన మేరకు రాష్ట్ర సంఘం పేరులో కురువ పదాన్ని తొలగించామని,ప్రస్తుతం జరిగిన జనరల్ బాడీ మీటింగులో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ఉన్న కురువలు విచ్చేసి, కురువలు కూడా కురుబ,కురుమలలో అంతర్ భాగమని చేసిన అభ్యర్థనతో కురువ అనే పదాని రాష్ట్ర సంఘంలో కురువ పేరును జత పరుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ,కురుమ,కురువ సంఘంగా పిలువబడుతుందని తెలియజేశారు. గతంలో 2018,2021 సంవత్సరాలలో రెండు సార్లు తనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ, కురుమ, కురువ సంఘం అధ్యక్షునిగా ఎన్నుకొన్నారని,కుల అభివృద్ధికి చేసిన కృషిని గమనించి తిరిగి తనను మూడవ సారి రాష్ట్ర అధ్యక్షునిగా తనకు అవకాశం కల్పించారన్నారు.నేటి నుండి 3 సంవత్సరాల పాటుఅప్పగించినఅధ్యక్ష భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ కుల అభివృధికి జాతి రాజకీయ అభివృద్ధికి కృషి చేస్తాన్నని చెప్పారు.ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు కొప్పల రాజన్న,గుడి రామాంజులు,రాజ్ కుమార్, రంగా,శ్రీనివాసులు,కోప్పల హరినాద్,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు ప్రజల ఆరోగ్యం,శ్రేయస్సుకి తొలి ప్రాధాన్యత

– 22వ వార్డు కౌన్సిలర్ ముబీనా సలీం వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వార్డు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వార్డులో మెరుగైన పారిశుద్ధ్య కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మదనపల్లి మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ ముబీనా సలీం పేర్కొన్నారు.శుక్రవారం వార్డులో మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పెద్దఎత్తున పారిశుద్ధ్య పనులు చేపట్టారు.ఇందులో భాగంగా వార్డు పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ వెనుక వైపు గల ఆంజనేయస్వామి గుడి వద్ద బహుదా కాలువకు ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్ల పొదలు,పిచ్చిమొక్కలను తొలగిం చారు.అలాగే డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ముబీనా సలీం మాట్లాడుతూ వార్డు ప్రజల శ్రేయస్సుకి తొలి ప్రాధాన్యతనిస్తున్నామన్నారు.ఈ నేపథ్యంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా సాయంత్రం వేళల్లో దోమల నివారణ కోసం ఫాగింగ్ చేస్తున్నామన్నారు.అలాగే వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులందరికీ సకాలంలో అందజేస్తున్నామన్నారు. మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డిల సహకారంతో వార్డులో మౌలిక వసతులతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.అలాగే వచ్చే శాసనసభ ఎన్నికల్లో తమ వార్డు నందు వైఎస్సార్ పార్టీకి గత ఎన్నికల కంటే ఎక్కువ మెజార్టీ సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

# వైఎస్ఆర్‌టియూసి పులివెందుల అంగన్వాడీ కమిటీ ఎన్నిక



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి ల సహకారంతో వై ఎస్ ఆర్ టి యూ సి అంగన్వాడీ కమిటీ ఏర్పాటు చేసిన జిల్లా అధ్యక్షులు మల్లూరి జాషువ ఈ అంగన్వాడీ కమిటీ అధ్యక్షులుగా వైఎస్ మనోహర్ రెడ్డిని ప్రకటించి అధ్యక్షురాలుగా పద్మావతి ని, ఉపాధ్యక్షులుగా లక్ష్మీ, సలీమా ని నియమించారు.ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ శ్రేణులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నడూ లేని విధంగా అంగన్వాడీలకు ఇచ్చిన మాట ప్రకారం జీతం పెంచి ఇవ్వడం జరిగింది అన్నారు. అంతే కాకుండా గత ప్రభుత్వ హయాంలో 5 లేదా 6 నెలకు జీతాలు లేక ఇబంధులు పడిన రోజులను మర్చిపోయే విదంగా ప్రతి నెల జీతాలు గంట కొట్టినట్టు 5వ తేదీ లోపు జీతాలు వేసి న ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రికే చెల్లుతుంది అన్నారు. మహిళ సాధికారతే దేయంగా ఆశా వర్కర్లు ఐతే నేమి, అంగన్వాడీ వర్కర్లకు ఐతేనేమి, సంఘమిత్ర వారికి ఐతేనేమి, వలంటరీ వ్యవస్థ ద్వారా అనేక సమస్యలు పరిష్కరించారని గుర్తు చేసుకోవాల న్నారు. రాష్ట్రం కష్టాల్లో ఉన్న మనకు తెలంగాణా ప్రభుత్వం కన్నా మిన్నగా జీతాలు ఇచ్చిన నాయకుడు మన ముఖ్యమంత్రి అన్నారు. వీటి అన్నింటిని గుర్తు ఉంచుకొని మనో ధైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఖచ్చితంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాబోయే రోజుల్లో మనకు మంచి జీతాలు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో పని చేసే ప్రతి టీచర్‌సహాయకురాలు అధ్యక్షులు వైఎస్ మనోహర్ రెడ్డి సమక్షం లో వైఎస్సార్ టియుసి అంగన్వాడీ యూనియన్ నందు సభ్యులుగా చేరి యూనియన్ నుబలోపేతంచేస్తూతదుపరి చిన్న పిల్లల మహిళలు ఆరోగ్య సంరక్షణకు పాటు పడాలని కోరడం అయినది.ఈ కార్యక్రమంలో ఆర్ పి యూనియన్ జిల్లా అధ్యక్షులు బండి. మరియలు , యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి. నరసింహ పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికుల మెడకు ఉరితాలతో నిరసన



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** మున్సిపల్. కార్మికులు మెడకు ఉరి తాళ్లు వేసుకొని నిరసన తెలిపారు సిఐటియు ఆధ్వర్యంలో జమ్మలమడుగు యూనియన్. నాయకులు మున్సిపల్ కార్మికులు జమ్మలమడుగు మాస్టర్ పాయింట్ వద్ద. నిరసన చేయడం జరిగింది. **ప్రధానమైన డిమాండ్లు :** సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి. దాసరి విజయ్ మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన హామీలను అమలు చేయాలి. 1.మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి. 2. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. 3. ఆప్కాస్ రద్దు చేయాలి. సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి. 4. నేటి ధరలకు అనుకూలంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి. 5. రిటర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలి. ప్రతినెల 5000 రూపాయలు పింఛన్ ఇవ్వాలి. 6. జీవో నెంబర్ సెవెన్ ప్రకారం క్యాబ్ డ్రైవర్లకు 18500 జీతం ఇవ్వాలి. ఆరు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి. 7. కరోనాల తీసుకున్న కార్మికులకు. ఆప్కాసులో కలపాలి వారికి వేతనాలు పెంచాలి. 8.చనిపోయిన కార్మికులస్థానంలో తొందరగా ఉద్యోగాలు ఇవ్వాలని నిరసన తెలిపారు ముఖ్య అతిథులుగామున్సిపల్రాష్ట్ర కమిటీసభ్యులు విజయ్ పాల్గొన్న రూ జమ్మలమడుగు మున్సిపల్ అధ్యక్షుడు నాగన్న. కార్యదర్శిశేఖర్. ట్రెజరర్ శివ. కమిటీ సభ్యులు చెన్నయ్య. యాకోబు . ఏసమ్మ. ప్రభావతి. జయలక్ష్మి పాల్గొన్నారు

## 18వరోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో 18వ రోజు జరుగుతున్న సమ్మెలో భాగంగా అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడిల సమస్యలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని కనీస వేతనం26000/-, పింఛన్ సౌకర్యం, గ్రాడ్యుయేట్ తదితర సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరప్రసాద్ తెలిపారు. పోరుమామిళ్లలో అంగనవాడి సమ్మె శిబిరంలో జనసేన జిల్లా ఇన్చార్జి సుంకర శ్రీనివాసులు, బద్వేల్ పోరుమామిళ్ల జనసేన కోఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపినారు. తదనంతరం సిఐటియు ఆధ్వర్యంలోబద్వేల్ రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటరమణకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్, మినీ అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపిటిఎఫ్ 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :**ఏపిటిఎఫ్ పోరుమామిళ్ల రీజియన్ నూతన క్యాలెండరు 2024 ఆవిష్కరణ స్థానిక ఎం ఆర్ సి కార్యాలయం నందు మండల విద్యాధికారి కాశయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భాస్కరరెడ్డి, జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులరెడ్డి, రామభూపాలరెడ్డి, మండల అధ్యక్షులు ,కార్యదర్శులు సత్తార్, వెంకట్రామిరెడ్డి, యాసిన్, శేషారెడ్డి, ఆదిశేషారెడ్డి, రామమోహనరెడ్డి, బాలయ్య, జానకిరెడ్డి, సుబ్బయ్య, అన్వర్ భాష, వెంకట సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పీలేరులో బుల్లితెర నటుల సందడి

పీలేరు మేజర్ న్యూస్ : పీలేరు పట్టణంలో నూతన సంవత్సరం సందర్భంగా మొట్టమొదటిసారిగా 31వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు బుల్లితెర నటులు సందడి చేయనున్నట్లు చాక్లెట్ ఫ్యాషన్ అధినేత సుబ్బు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమం జబర్దస్త్ టీం అయినా బుల్లెట్ భాస్కర్, నాటి నరేష్, బిగ్ బాస్ ప్రైమా, నటులు హాజరవుతున్నారని ఈ సందడి తిరుపతి రోడ్డులోని ఎస్వీఎస్ కళ్యాణ మండపం నందు జరుగుతుందని సుబ్బు తెలిపారు.






## ఫిష్ ఆంధ్ర డెలిషియస్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో శుక్రవారం మధ్యాహ్నం అనంతరాజంపేట నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మత్స్యశాఖ వారి సహాయంతో ఫిష్ ఆంధ్ర డెలిషియస్ రెస్టారెంట్ ను ప్రభుత్వ విప్ శాసనసభ్యుల కొరముట్ల శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, రాజంపేట డిఎస్పి విఎన్ కె చైతన్య,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,ఎంపీటీసీ బండారు మల్లికార్జున,చక్రపాణి,జైపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలి

### ఫామ్ 6,7,8లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** జిల్లాలో వందశాతం తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఓటర్ల జాబితా సవరణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించడానికి అధికారులందరూ బాధ్యతగా పని చేయాలన్నారు.ప్రత్యేక ఎలక్టరోల్ పై బిఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి ఖచ్చితంగా పరిశీలన చేసి పటిష్టవంతంగా జాబితా రూపొందించాల న్నారు. వెరిఫికేషన్ కోసం వెళ్ళినపుడు పేర్లు, చిరు నామాలు, ఫోటోలు, అడ్రస్ ఇలా అన్ని వివరాలు పరిశీలించాలని, డబుల్ ఫోటోలు, డుప్లికేట్ ఓట్లు ఉంటే సరిచేయాలని సూచించారు. ఒక ఇంటిలో ఎంతమంది ఓటర్లు ఉంటే వారందరి ఓట్లు ఏ పోలింగ్ స్టేషన్లో ఉన్నా యో సీరియల్ నెంబర్లు పరి శీలించాలన్నారు.సరైన కారణాలతో తొలగింపులు చేయాలని, అలాంటి తొలగింపులకు రికార్డు ఉండా లని సూచించారు. మరణాల కేసులు లేదా వలసలు మొదలైన వాటి తొలగింపులకు భారత ఎన్నికల సంఘంమార్గదర్శకాలను తప్పనిసరిగాఅనుసరిం చాలన్నారు.రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాల న్నారు. ఫారమ్ 6 ఫారమ్-7,ఫారమ్-8లపెండిన్సిలు,అన్ ప్రాసెస్డ్ అప్లికేషన్లను ఎప్పటికప్పుడు పూర్తి చేసి అప్డేట్ చేయాలని అధికా రులను ఆదేశించారు. ఫిర్యాదులు వచ్చిన అప్లికే షన్లపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, రాయచోటి, రాజంపేట, మదనపల్లె ఆర్డీవోలు,రంగస్వామి,రామకృష్ణారెడ్డి, మురళి ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల వారి వివాహ వేడుకలలో వైఎస్సార్సీపీ నాయకులు వైఎస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** కొప్పాల వారి వివాహ వేడుకలలో పులివెందుల వైయస్సార్సీపి నాయకులు పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఇతర వైకాపా నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారంపులివెందుల నియోజకవర్గం వేంపల్లె టౌన్ పరిధిలో ఉన్న మధు రెడ్డి కళ్యాణమండపంలో ముతుకూరు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు కొప్పులశివారెడ్డివివాహానికిమునిసిపల్ఇంఛార్జివైఎస్ మనోహర్ రెడ్డి , ఛైర్మెన్ వరప్రసాద్ ,రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి , జెసియస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్ వేంపల్లి , చక్రయపేట మండల నాయకులు పాల్గొని వధూ వరుల ను ఆశీర్వదించడం జరిగింది.



## శ్రీ సౌమ్యనాథ స్వామిని దర్శించుకున్న జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రజిని



**నందలూరు (మేజర్న్యూస్):** ఉమ్మడి కడప జిల్లాలో ప్రసిద్ధ గాంచిన చారిత్రాత్మక, ప్రముఖ వైష్ణవ క్షేత్రంగా పేరుగాంచిన శ్రీ సౌమ్యనాథ స్వామి వారిని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి (హైకోర్టు న్యాయవాది)రజినిదర్శించు కున్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఆమెకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యా దలతో పూల మాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టతను ఆమెకువివరించారు. న్యాయవాది అద్దంకి జానకినాథ్, ఉపాధ్యాయులు అద్దంకి రజని, కసువు లక్ష్మి , పద్మావతి పాల్గొన్నారు.

## తహసిల్దార్ నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి

**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని డిసి గోవిందరెడ్డి నగర్లో అట్లూరు మండల తహసిల్దార్ గాజులపల్లె రవిశంకర్ నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి హాజరయ్యారు. అనంతరం తహసిల్దార్ రవిశంకర్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డిని మెమొంటో మరియు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సీఎం భాష, మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గాజులపల్లె శ్రీనివాసులు, పోరుమామిళ్ల పంచాయతీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి రవికుమార్, రాళ్లపల్లి నర్సింహులు, ఓబన్న, నాయుడు భూతప్ప, అలాగే తహసిల్దార్లు, రెవిన్యూ సిబ్బంది,సర్పంచులు పాల్గొన్నారు.



## పోరుమామిళ్లలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన సీనియర్ నాయకులు



–మూర్తి, అవినీతి పాలనను గద్దె దించేంతవరకు నిద్ర పోయేది లేదుజిల్లా కోఆర్డినేటర్

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోరుమామిళ్లలో శుక్రవారం హట్టాసంగా జనసేన పార్టీ కార్యాలయాన్ని జనసేన సీనియర్ నాయకులు పి.వి.యస్ మూర్తి, జిల్లా కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్, రాష్ట్ర కార్యక్రమాల కార్యదర్శి సురేష్ బాబు, బద్వేల్ నియోజకవర్గం వర్గ కోఆర్డినేటర్ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ కార్యాలయాన్ని శీలంశెట్టి లక్ష్మయ్య, శ్రీమతి శీలంశెట్టి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం రానున్న ఎన్నికలో జనసేన, తెలుగుదేశం పార్టీల బలోపేతానికి శుభసూచకమన్నారు. రాష్ట్రం లో అరాచకమైన అవినీతి పాలన నడుస్తుందని జగన్ రెడ్డిని గద్దెదించేందుకే జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడిగా పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. చేతగాని దద్దమ్మ పరిపాలన ఎటువంటి అనుభవం లేని నాయకుడు జగన్ రెడ్డి, ఇటువంటి నాయకున్ని గద్దతింపకపోతే రాష్ట్ర ప్రజలు ఎంతో నష్టపోతారని పేర్కొన్నారు. ఆర్థిక ఉగ్రవాది సంక్షేమాల పేరుతో బటన్ నొక్కుతూ 12 లక్షల కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టారన్నారు.. సమస్యలపోరాటానికిజనసేన, తెలుగుదేశం పార్టీలు రెండు సిద్ధంగా ఉన్నాయన్నారు. కడప జిల్లాలో రానున్న ఎన్నికలలో 8 సీట్లు జనసేన తెలుగుదేశం కైవసం చేసుకుంటున్నారు. కడప జిల్లా నడిబొడ్డున చాలెంజ్ చేసి చెబుతున్నాం రానున్న ఎన్నికలలో జగన్ రెడ్డిని పులివెందులతో సహా ఓడించి ఇంటికి పంపించేంతవరకు జనసేన, తెలుగుదేశం పార్టీలు నిద్రపోవున్నారు. రామన కాష్టమైన ఈ రాష్ట్ర భవిష్యత్తును కాపాడేందుకు జనసేన, తెలుగుదేశం పొత్తులు పెట్టుకున్నదన్నారు. ఈ పొత్తులను ప్రజలు ఆశీర్వదించి రానున్న ఎన్నికలలో కడప జిల్లాలో పెద్దమెజార్టీతోగెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్, టిడిపినాయకులురామసుబ్బారావు, ఇమామ్ హుస్సేన్,జనసేననియోజవర్గసమన్వయకర్తలు నందకిషోర్, మురళి, జిల్లా కార్యక్రమాల కార్యదర్శి ఖలీల్ భాషా, వెంకటేష్, మనోహర్, షేక్ ఇమ్రాన్, లకిడి, వంశీ తెలుగుదేశంనాయకులుజనసేననాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరానికి నిర్వహించి పట్టణంలో ర్యాలీగా గాంధీ మహాత్మా విగ్రహం వద్ద నివాళులర్పించారు.

## అంగన్వాడీల శిబిరానికి వెళ్లి మద్దతు తెలిపిన టిడిపి నాయకులు



**ప్రొద్దటూరు, మేజర్ న్యూస్ :** స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేస్తున్న నిరవధిక సమ్మెలో శుక్రవారం పాల్గొన్న టీడీపీ రాష్ట్ర నాయకులు సిఎం సురేష్ నాయుడు, వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం సురేష్ నాయుడు మాట్లాడుతూ కనీసం వేతనం కూడా ఇవ్వకుండా అంగన్వాడీలతో వైసీపీ ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని, వేలాది మంది అంగన్వాడీ మహిళలు గొంతెత్తి అరుస్తున్నా ప్రభుత్వంలో కదలికలేదని మండిపడ్డారు. ఈ సమ్మెలో పాల్గొంటున్న వారికి చేయూతగా, అంగన్వాడీ సంఘానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించి, వారికి ప్రతి రోజు అన్న క్యాం టీన్ ద్వారా భోజన వసతి ఏర్పాటు చేస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే, అంగన్వాడీ వర్కర్ల సమస్యల్ని మా అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని,మీఅందరికితోడుగా నేను నిలబడ తానని సిఎం సురేష్నా నాయుడు హామీ ఇచ్చారు. ఈ అంగన్వాడీ సమ్మెలో టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్ ముక్తియార్, టౌన్ ప్రెసిడెంట్ ఈ.వి. సుధాకర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధినల్లబోతులనాగరాజు, 23,24వార్డ్ ఇంచార్జి టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఖలీల్ భాషా తదితరులు పాల్గొని అంగన్వాడీలకు మద్దతు తెలిపారు.



## ప్రాజెక్టులు పూర్తిచేసి రైతులను ఆదుకోవాలి

– రైతు సేవ సమితి నాయకులు ఏవి రమణ

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని రైతు సేవా సమితి అధ్యక్షులు ఏవి రమణ తెలిపారు. వైయస్సార్ కడప జిల్లాలో మూడు నియోజకవర్గాలైన ప్రొద్దుటూరు ,మైదుకూరు ,కడప, నియోజకవర్గ రైతులకు సాగునీటి ప్రాజెక్టులైన కేసీ కెనాల్, తెలుగు గంగ కాలువలకు శంకుస్థాపనలకే పరిమితమైన రాజోలి, జోలదరాశి సాగునీటి ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పనులు మొదలుపెట్టి పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని రైతు సేవాసమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ పేర్కొన్నారు. శుక్రవారం దువ్వూరులో రైతు సేవా సమితి మరియు ప్రజాసంఘాలైన బహుజన సమాజ్ పార్టీ, న్యాయ విద్యార్థి విభాగం సభ్యులతో కలిసి దువ్వూరు మండల తాహసిల్దార్ రామకుమారికి రైతులు ఎదుర్కొం టున్న ఈ క్రింది సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి చేయవలసిందిగా వినతి పత్రం సమర్పించడం జరిగిందని రమణ తెలిపారు. వినతిపత్రంలో భవిష్యత్తులో కే.సి కెనాల్, తెలుగు గంగ ఆయకట్టు రైతులకు శ్రీశైలం నుండి నీరు రావాలంటే కష్టమవుతుందని శ్రీశైలం ప్రాజెక్టు రెండు రాష్ట్రాలకు తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ కు కలిసి ఉండడం వల్ల పై రెండు కాలువలకు నేరుగా నీరు రావాలంటే కష్టమవుతుందని మేధావులు ఆలోచించి అందుకోసం ముందస్తుగా రాజోలి ,జోలదరాశిప్రాజెక్టులకుశంకుస్థాపన చేసినటువంటి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిచేసి ఆయకట్టు రైతులకు నీరు అందించడంలో విఫలమైందని, ప్రాజెక్టుల పూర్తికి నిధుల కేటాయించి పూర్తి చేయాలనితెలిపారు. ఈ సంవత్సరం పకృతి కరుణ చూపకపోవడంతో వర్షాలు లేక రైతులు కరువు భారం పడడం జరిగింది. బోర్ల కింద ,బావుల కింద అరకొరగా వేసిన పంటలు కాపు దశలో వచ్చిన తుఫాను వల్ల పంట నష్టపోయి రైతులు దెబ్బతినడం జరిగింది. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సహాయం చేసి ఆర్థికంగా ఆదుకోవాలని మనవి. దువ్వూరు మండల రెవెన్యూ కార్యాలయంలో సంవత్సరాల తరబడి రైతుల పొలాలు ఆన్లైన్ నమోదు కాక, పాస్ బుక్కులు అందక ఇబ్బందులు పడుతున్న, రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవి.రమణతోపాటు రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు, నియోజకవర్గ నాయకులు కత్తి నాగిరెడ్డి, సమితి దువ్వూరు మండల కార్యదర్శి సీతారాముడు, న్యాయ విద్యార్థి విభాగం నాయకులు గంగికుంట నాగరాజు, బహుజన సమాజ్ పార్టీ నాయకులు అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలో విజయం సాధించిన వారికి బహుమతులు ప్రధానం



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ఆధ్వర్యంలో విద్యార్థులకు డిసెంబర్ 30వ తారీఖున ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ , ప్రైవేటు జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ–డివైఎఫ్ఐ బాధ్యుడు వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ టోర్నమెంట్ లో విజేతలకు మెడల్స్ , కప్స్ ను పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంచాల.పుష్పరాజు సిఐటియు ప్రధాన కార్యదర్శి దాసరి విజయ్ ముఖ్యంగా అతిథిగా హాజరై కి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని వారి యొక్క మానసిక కులాసానికి ఆనందంగా కలిగించే లాగా శరీర అభివృద్ధిని ఒత్తిడికి లోను కాకుండా జ్ఞాపక శక్తిని పెంపొందించడానికి వీలుగా విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ విద్యార్థుల కోసం ఇలా క్రీడా పోటీలను నిర్వహించడం పట్ల అభినందించాల్సిన విషయం అని తెలిపారు. కావున ఇరుజట్లు గెలుపోటములు సహజమని ఇందుకు క్రీడా రూల్స్ విభిన్నంగా ఆడకుండా క్రీడా స్ఫూర్తితో గెలిచి ముందుకు సాగిన ఇరు జట్ల ను అభినందించారు. విజయతగా స్థానిక షిరిడి సాయి జూనియర్ కాలేజ్ విద్యార్థులను నిలువగా రన్నర్గా ఎస్వి జూనియర్ కళాశాల విద్యార్థులు నిలవడం జరిగిందని తెలిపారు అనంతరం ఆడిన ప్రతి ఒక్క ప్లేయర్ కి మెడల్స్ వేసి గిరిజట్ల కళాశాలలకు టోర్నమెంట్ తకప్పును అందించడం జరిగిందని తెలిపారు.ప్రతి ఒక్క విద్యార్థిలో ఉన్న క్రీడా టాలెంట్ అనేది బయటికి వస్తుందని వారిని భవిష్యత్తులో జిల్లా స్థాయిలో కూడా పెద్ద పెద్ద టోర్నమెంట్లలో ఆడే విధంగా కొన్ని టెక్నికులుగల్లిస్థాయిక్రీడలను నుంచి నేర్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి హుస్సేన్ మియా ,పవన్ , హరిబాబు , సురేంద్ర ఇషాద్ ఎస్ఎఫ్ఐ నాయకులు కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, క్రీడ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీలు



**కమలాపురం మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రికెట్ పోటీల నిర్వహణ కోసం స్థానిక సిఎస్ఐ చర్చి గ్రౌండలో క్రీడాకారులకు అనువుగా మైదానాన్ని సిద్ధం చేస్తున్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా పోటీలు విజయవంతం అయ్యేందుకు కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రతినిధులు అహర్నిశలు పాటుపడుతున్నారు. అందులో భాగంగా క్రికెట్ పోటీలు ఘనంగా జరిపేందుకు జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పుల్లారెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ ఉత్తమ రెడ్డిలు క్రీడా మైదానాన్ని పర్యవేక్షించారు, క్రికెట్ పోటీలపై ప్రజల్లో ఎక్కువ ఆసక్తి ఉన్నందువల్ల ఈ పోటీలు బాగా జరిగేందుకు ప్రజా ప్రతినిధులు తమ వంతు సహాయం అందిస్తున్నారు..

## కొత్తపల్లెలో పూడికతీత



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని రామేశ్వరం నుండి వయా కొత్తపల్లె కానపల్లె వరకు వెళ్లే డ్రైనేజీ కాలువ పూర్తిగా బ్లాక్ కావడంతో కొత్తపల్లి పంచాయతీ ప్రజలుదుర్గంధంతోఇబ్బంది పడుతూ ఉన్నారన్న విషయాన్ని తెలుసుకున్న కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ మరియు కడపజిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి వెంటనే హిటాచి ద్వారా కాలువలోని సిల్టును తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. కొత్తపల్లి పంచాయతీ పరిధి నుండి కానపల్లి వరకు మురుగుకాలువలోని సిల్ట్ ను తీసి మురుగునీరు సక్రమంగా వెళ్లేందుకు ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టానని కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కడప జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అన్నారు. ఎంతో అభివృద్ధిచెందుతున్నకొత్తపల్లెపంచాయతీపరిధిలో ఎవరైనా సరే నివాసాలు ఏర్పాటు చేసుకోవాలన్నా వెంటనే అనుమతులను ఇస్తామని అటువంటి వారు ఎవరైనా ఉంటే తమను కానీ పంచాయతీ కార్యాలయంలో గాని కలిసి తమ పనిని చేసుకోవాలని కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అన్నారు.

## ప్రజలకు వైసీపీ చేసిన మేలు ఏంటో చెప్పడానికి బహిరంగ చర్చకు సిద్ధమా

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలకు వైసీపీ చేసిన మేలు ఏంటో చెప్పడానికి బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రొద్దుటూరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమని, ఈ నాలుగున్నర సంవత్సరముల కాలంలో వైసీపీ చేసిందేమీ లేదన్నారు. ప్రొద్దుటూరు లో ప్రజలకు మంజూరు చేసిన 25 వేల ప్రభుత్వ గృహాలలో 10 ఇల్లు కూడా ఇంకా పూర్తి కాలేదని, ప్రొద్దుటూరు కు ఇచ్చిన 25 వేల ఇళ్లకు ఒక్కో ఇంటికి లక్ష ఎనభై వేలు కేంద్రం ఇస్తోందని వివరించారు. 2014 నుంచి ప్రొద్దుటూరు లో జరిగిన ప్రతి క్రైం లో వైసీపీ నేతల హస్తం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయసహకారాలు లేకుండా ఏపీ లో వచ్చే ఏ ప్రభుత్వం అయిన మనుగడలేదని స్పష్టం చేశారు. ఉద్యోగుల జీత భత్యాలు సైతం కేంద్రప్రభుత్వం నిధులతో చెల్లిస్తున్నారని, ప్రజలకు వైసీపీ చేసిన మేలు ఏంటో చెప్పడానికి బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఆరవేటి సుబ్రహ్మణ్యం, పట్టణాధ్యక్షులు వంకదారి నరేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.



# మాట తప్పి మడమ తిప్పిన ముఖ్యమంత్రి

– తనకు సెక్యూరిటీని తప్పించి ఏం చేయాలనుకుంటున్నారు – టిడిపి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

– నా ప్రాణానికి ఏదైనా జరిగితే ముఖ్యమంత్రి వైయస్ జగన్, అవినాష్ రెడ్డి దే బాధ్యత



**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** తనకున్న సెక్యూరిటీ, గన్మాన్ తొలగించడం దారుణమని తనకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో వైయస్ భారతి రెడ్డితో, ఎంపీ అవినాష్ రెడ్డి తో ప్రాణహాని ఉందని టిడిపి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అన్నారు, శుక్రవారం ఆయన కడపలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎలక్షన్లు రెండు మూడు నెలల్లో జరుగుతాయి అనగా ఈలోపే తనకున్న సెక్యూరిటీని తప్పించడం ఎంతవరకు సబబు అని ఆయన ముఖ్యమంత్రిని ప్రశ్నించారు, ఈ సమయంలో నేను ప్రజల్లోకి వెళ్లకుండా చేసేందుకే తనపై కుట్ర పన్నారని ఆయన వెల్లడించారు, తనకు ఏదైనా జరిగితే దీనికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన సతీమణి వైయస్ భారతి రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు, తనకు సెక్యూరిటీని తప్పించడం పట్ల ఆంతర్యం ఏమిటో తెలియదని, ప్రతి ఆదివారం వల్లూరు పోలీస్ స్టేషన్ కు వెళ్లి నేను సంతకం చేసి రావాల్సి ఉందని అలాంటిది, నాకు ఎలాంటి సెక్యూరిటీ లేకుండ చేయడం బాధాకరమని తెలిపారు, ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని ఉన్న పోలీస్ స్టేషన్ ను, తాసిల్దార్ కార్యాలయాన్ని, ఎంపీడీవో కార్యాలయాన్ని పగలగొట్టి నాలుగైదు కోట్లు ప్రజాధనం ఖర్చు చేసి కొత్త కార్యాలయాలు నిర్మించి వాటిని ప్రారంభించడానికి మరో మూడు నాలుగు కోట్లు హెలికాప్టర్ , పోలీసుల బందోబస్తు వంటి వాటికోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు, అంతే తప్ప పులివెందుల ప్రజలకు కానీ రైతులకు కానీ ఒరిగిందేమీ లేదన్నారు, పైడిపాలెం లో సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ రైతులకు సాగునీటినీ ఇచ్చేందుకు మనసురాని ముఖ్యమంత్రి, రైతులకు ఏదో చేస్తానని ప్రగాల్ బాలు పలకడం సరికాద న్నారు, ఇప్పటికే భూమిలో విత్తనంవేయనటువంటి రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పంటల భీమా ఏ విధంగా వర్తిస్తాయో ముఖ్యమంత్రి తెలపాలని ఆయన ప్రశ్నించారు, గన్మెన్లను తొలగిస్తే ప్రజల్లో తిరగకుండా ఉంటాను అనుకున్నారా! అలాంటి ఇదేమి జరగదు, నిత్యం ప్రజల్లోనే ఉంటాం ప్రజా సమస్యలపై పోరాడుతాం అని ఆయన అన్నారు, గన్ మాన్ లను తొలగించడం పట్ల ఆయన న్యాయస్థానాన్ని సంప్రదిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు, ముఖ్యమంత్రి ఆ నియోజకవర్గంలో ఈ నియోజకవర్గంలో మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పడం జరుగుతుందని ఒకవేళ ముఖ్యమంత్రి పులివెందుల నియోజకవర్గం వదిలి వేరే నియోజకవర్గం లో పోటీ చేస్తే, చంద్రబాబు నాయుడు ను బతిమాలినైన తను కూడా నియోజకవర్గం మార్పు చేసుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎక్కడ పోటీ చేస్తే అక్కడ నేను పోటీ చేస్తానని ఆయన తెలియజేశారు, అనంతరం టిడిపి పొలిట్ బ్యూరో శ్రీనివాసులు రెడ్డి మాట్లా డుతూ, గత నాలుగున్నర సంవత్సరాలలో ముఖ్య మంత్రి చేసింది ఏమీ లేదని ఆయన తన మేనిఫెస్టోలో 199 వాగ్దానాలు ఇవ్వడం జరిగిందని అందులో 17 మాత్రమే అమలు చేశాడని మాట తప్పి మడమ తిప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు, నవరత్నాల పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ 95% నెరవేర్చడం జరిగిందని ముఖ్యమంత్రి ఆయన మంత్రులు చెప్పుకోవడం సిగ్గుచేటని ఆ హామీలు ఇది శాతం అమలు కాలేదని ఆయన దుయ్యబట్టారు, అధికారంలోకి వస్తానే మద్యం నిషేధం అమలు చేస్తామని అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్తామని చెప్పిన మాట వాస్తవం కాదా ముఖ్యమంత్రి అని ఆయన ప్రశ్నించారు, మద్య నిషేధం దేవుడు ఎరుగు, ఊరూరా బెల్ట్ షాపులు ఎక్కువయ్యాయని కొత్త కొత్త మద్యం బ్రాండ్లు కూడా తీసుకురావడం జరిగిందని ఆయన దుయ్యబట్టారు, అదేవిధంగా అధికారంలోకి రాగానే 25 లక్షల ఇల్లు నిర్మిస్తానని చెప్పి, టిడిపి హయాంలో నిర్మించిన ఇండ్లను కూడా ఇంతవరకు పేద ప్రజలకు పంపిణీ చేయలేదని ఇంత దుర్మార్గమైన పాలన ఇప్పుడు చూడలేదని ఆయన అన్నారు, ఇకపోతే జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పి 70 శాతం పూర్తయిన పోలవరాన్ని కూడా గాలికి వదిలేసి మాయ మాటలు చెబుతున్న ముఖ్యమంత్రి కి రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని ఆయన తెలియ చేశారు..

## రాష్ట్ర బడ్జెట్ను సర్వనాశనం చేసిన సీఎం

టిడిపి సీనియర్ నాయకులు అమీర్ బాబు, లక్ష్మి రెడ్డి



**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర బడ్జెట్ను సర్వనాశనం చేశారని టిడిపి కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జి అమీర్ బాబు, సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి విమర్శించారు. శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో 25వ డివిజన్ అన్నమయ్య సర్కిల్ నుంచి కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరలు విపరీతంగా పెరిగి సామాన్య మధ్దతు ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రకాల ధరలను సీఎం జగన్మోహన్ రెడ్డి పెంచేశారని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయో అని ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారని పేర్కొన్నారు. టిడిపి హామీలను జగన్ కాపీ కొడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. మా నాయకులు చంద్రబాబు నాయుడు మినీ మహానాడులో ఇచ్చిన ఆరు వాగ్దానాలు ప్రజల మనసుల లో నిలిచిపోయాయన్నారు మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం గ్యాస్ వంటివి ఆకట్టుకునే విధంగా ఉన్నాయన్నారు చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బంధించినప్పటికీ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేయడం తెలుగుదేశం పార్టీ క్యాడర్లో మరింత జోష్ నింపిందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, జయరామిరెడ్డి, ఓబుల్ రెడ్డి, మైనార్టీ నాయకులు నాసర్ అలీ, ఇమ్రాన్ ,నాగేంద్ర నాయుడు, శేషయ్య నాయుడు, రవి, శంకర్ మామిళ్ళ శివ, 25వ డివిజన్ ఇంచార్జి చంద్రమౌళి, గంధం లక్ష్మణుడు, చిప్పగిరి మీనాక్షి, స్వర్ణలత, అరుణ, మాధవి, అమరావతి, మల్లేశ్వరి నిర్మల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండవ రోజు సింగపూర్ టౌన్షిప్ లో చెట్లు నాటే కార్యక్రమం..




**కడప మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల బాయ్స్ కడప కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు సందర్భంగా కడపనగరం శివార్లలో ఉన్న సింగపూర్ టౌన్షిప్ నందు శుక్రవారం చెట్లు నాటే కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ చెప్పలి రాజారావు, సింగపూర్ టౌన్షిప్ ప్రెసిడెంట్ బండి రాఘవరెడ్డి, సెక్రటరీ మల్లికార్జునరెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ ప్రభాకర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొని చెట్లు నాటే కార్యక్రమం లో కడప ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చెప్పలి. రాజారావు పాల్గొన్నారు.

## లింగ నిద్ధారణ పరీక్షలు నేరం : మహిళా కళాశాలలో అవగాహన సదస్సు..




**కడప మేజర్ న్యూస్ :** గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించడం నేరమని భ్రూణ హత్యలు నుంచి బాలికలను కాపాడాలని డిప్యూటీ డి ఈ ఎం ఓ రమణమ్మ అన్నారు, శుక్రవారం స్థానిక కోటిరెడ్డి మహిళా కళాశాలలో లింగ ఆధారిత హింస గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గురువిరెడ్డి అధ్యక్షత వహించారు, ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రమణమ్మ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని ఆ పరీక్షలు చేయించుకున్నట్లయితే మూడు లేదా ఐదు సంవత్సరాలు జైలు శిక్ష 50 వేలు జరిమానా ఉంటుందన్నారు, లింగ నిర్ధారణ పరీక్షల ద్వారా బాలికల భూణహత్యలు ఎక్కువ అయ్యాయని అందువల్ల సమాజంలో పురుషుల కన్నా మహిళల శాతం తక్కువగా ఉన్నారన్నారు, విద్యార్థినిలు ఈ అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు, నూతన సరోగసి చట్ట ప్రకారం అద్దె గర్భం ధరించాలనుకున్న మహిళ రక్త సంబంధీకురాలై ఉండాలన్నారు. పార లీగల్ వాలం టర్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వరకుమార్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వేధింపులకు గురి చేస్తే వాటి నుండి కాపాడేందుకు ప్రభుత్వం చట్టాలను రూపొందించిందని వివరించారు, ఈ చట్టాల ప్రకారం మహిళలను దూషించడం ఇతరత్రా చర్యలకు పాల్పడితే వారిపై కఠిన కారా గారా శిక్షలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ డి ఎం హెచ్ ఓ మల్లయ్య, డాక్టర్ జి విజయలక్ష్మి దేవి, డాక్టర్ శచీ దేవి నాగరత్నమ్మ మీనా కుమారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

## ఏజీ గార్డెన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించండి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి, 2004 నుండి 2014 వరకు అప్పటి కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ స్థలాలు కేటాయించి ఇంది రమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరిగిం దని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఇందిరమ్మ కాలనీలలో ఇంతవరకు , నీటి సౌకర్యం కరెంటు సౌకర్యం, సిసి రోడ్లు, సైడ్ కాలవలు నిర్మించక పోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని శిబ గతుల్ల కాలనీ, ఏ జి నగర్ ఈ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్న సమయంలో కొన్ని వేల పేద కుటుంబాలకు జాగాలు ఇచ్చి ఇళ్లలు నిర్మించి ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకు అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంలోవైకాపాప్రభుత్వం విఫలమైంద న్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పిం చాలని ఆయన డిమాండ్ చేశారు. కాపాడాలని ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు దర్బార్ భాష, డిసిసి మైనార్టీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అలీ, జిల్లా మైనార్టీ సెక్రెటరీ యహియా బాషా, పాల్గొన్నారు.

## రాజానగర్ చేనేత క్లస్టరుకు రూ.136.650 లక్షలు మంజూరు

– జౌళిశాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ రాజారావు వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారత ప్రభుత్వం చేనేత మరియు జౌళి మంత్రిత్వ శాఖ అన్నమయ్య జిల్లా,మదనపల్లి మున్సిపాలిటీ 35వ వార్డు పరిధిలోని రాజానగర్ చేనేత క్లస్టర్ ను 2023-24 సంవత్సరానికి ఎంపిక చేసినట్లు జౌళిశాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ రాజారావు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం రాజానగర్ చేనేత క్లస్టర్ అవగాహన సదస్సు వార్డు కౌన్సిలర్ ఎస్.వి.రమణ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 243 మంది చేనేత కార్మికులు సభ్యులుగా ఉన్నారన్నారు.అదేవిదంగా రాజానగర్ చేనేత క్లస్టరుకి మొత్తం రూ.136.650 లక్షలు విడుదలయ్యాయన్నారు.ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా కింద రూ.127.235 లక్షలు మరియు లబ్దిదరుని వాటా రూ.9.415 లక్షలు అన్నారు.మొదటి విడతగా 121 మంది క్లస్టర్ సభ్యులకు రూ.42.210 లక్షలు మంజురయ్యాయన్నారు.రాజానగర్ చేనేత క్లస్టర్ 2023-24 నుండి 3 సంవత్సరాలపాటు రాష్ట్ర సంచాలకులు,చేనేత జౌళిశాఖ క్లస్టర్ నియమ నిబంధనలను అనుసరించి అమలు చేస్తారన్నారు.రాజానగర్ చేనేత క్లస్టరులోని 243 సభ్యులకు గుంతమగ్గాలు మరియు ఇతర మగ్గం పరికరాలు మంజూరయ్యాయన్నారు.అదే విధంగా నియ మితులైన డిజైనర్ ద్వారా క్లస్టరులోని సభ్యులకు డిజైనింగుపై శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.ఈ అవకాశాన్ని క్లస్టర్ సభ్యులు సద్వినియోగంచేసుకోవాలన్నారు.అన్నమయ్యజిల్లా హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి,డెవలప్మెంట్ ఆఫీసర్ పవన్ కుమార్ రెడ్డి,రాజానగర్ క్లస్టర్ డెవలప్ మెంట్ ఎగ్జిక్యూటివ్ ప్రసాద్ యాదవ్,రాజా నగర్ టెక్స్ టైల్ డిజైనర్ రహమతున్నీషా పెద్ద ఎత్తున చేనేత కార్మికులు పాల్గొన్నారు.

